అవనిగడ్డలోని గాంధీక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన కృష్ణా జిల్లా రచయితల 16వ మహా సభల్లో అప్పాజోశ్యుల సత్యనారాయణకు మండలి వెంకటకృష్ణారావు భాషా సేవా పురస్కారం అందిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, చిత్రంలో జస్టిన్ శంకరనారాయణ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు
– న్యూస్‌టుడే, అవనిగడ్డ

'హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ తీరు'

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : 'జగన్ క్రైస్తవ మతం తీసుకున్నారు... తప్పులేదు. ఆయన పాలించిన ఐదేళ్ల కాలంలో హిందూ సంప్రదాయాలను మంటకలిపేలా... వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారు' అని భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి ఆరోపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో వైకాపా నాయకులు దేవాలయాల్లో పూజలు నిర్వహించిన నేపథ్యంలో.. 'గోవు ఘోష విను గోవిందా' పేరుతో గో మూత్రంతో ఆలయాలను భాజపా నాయకులు శుద్ధి చేస్తున్నారు. అందులో భాగంగా లబ్బీపేట వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం శుద్ధి చేశారు. ఆయన మాట్లాడుతూ... వైకాపా ప్రభుత్వం హయాంలోనే శ్రీవారి లడ్డూని అపవిత్రం చేశారని మండిపడ్డారు. లడ్డూ కల్తీ కాలేదని, కావాలనే రాజకీయాలు చేస్తున్నారంటూ.. ప్రక్షాళన పేరుతో వైకాపా నాయకులు చేపట్టిన చర్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. కల్తీ నెయ్యి ఘటనపై విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, నాయకులు చైతన్యశర్మ, నాగేశ్వరరావు, షేక్ బాజీ, కాకాని తరుణ్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భాజపా నేతలు కుమారస్వామి, శ్రీరామ్ తదితరులు

సమన్వయంతో సాగుదాం... అమ్మ సేవలో తరిద్దాం...

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా ఈసారి పోలీసు, రెవెన్యూ, దేవాదాయ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసేలా ప్రణాళిక రూపొందించామని, సామాన్య భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు, కలెక్టర్ సృజన చెప్పారు. ఆదివారం కమిషనర్ కార్యాలయంలో ఈవో రామరావుతో కలిసి వారు సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. మీడియా ప్రతినిధుల సూచనలు తీసుకున్నారు.
- ఈనాడు, అమరావతి

ఉత్సవాల బందోబస్తుకు వినియోగించనున్న పోలీసులు
5,200
సీసీ కెమెరాలు: 500
డ్రోన్లు: 8 సెక్టార్లు: 36
ఇందులో లా అండ్ ఆర్డర్ సెక్టార్లు: 25
ట్రాఫిక్ సెక్టార్లు: 11
కంపార్టుమెంట్లు: 35
పార్కింగ్ ప్రదేశాలు: 17

మాట్లాడుతున్న సీపీ రాజశేఖర్‌బాబు. చిత్రంలో డీసీపీ గౌతమిశాలి, కలెక్టర్ సృజన, ఈవో రామారావు

భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ.. 'గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. సామాన్య భక్తులకు సంతృప్తికరంగా ఉండేలా అమ్మవారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూలైన్లు, స్నానఘాట్‌లు, మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు నిరంతరం తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అమ్మవారి దర్శనం త్వరితగతిన అయ్యేలా దృష్టి పెట్టాం. భక్తుల సౌకర్యార్థం లగేజీ, చెప్పులు భద్రపరుచుకునేందుకు 30 క్లాక్ రూములను ఏర్పాటు చేస్తున్నాం. దర్శనానికి విచ్చేసే వీఐపీ, వీవీఐపీలు, ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించామ'ని చెప్పారు.

కెనాల్‌రోడ్డులోని వినాయకుని గుడి వద్ద స్వాగత ద్వారం

లోటుపాట్లు సరిదిద్దుకుని..

- గతేడాది కంటే ఈసారి భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గతంలో ఉత్సవాల సందర్భంగా తలెత్తిన లోటుపాట్లను సరిదిద్దుకుని ముందుకు సాగుతున్నాం. యానిపామ్‌లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది దర్శనానికి అనుమతించడం లేదు. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ అధికారులు, సిబ్బంది మధ్య ఈసారి సమన్వయం ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నాం.
- బందోబస్తు నిమిత్తం అన్ని ప్రాంతాలను 36 సెక్టార్లుగా విభజించాం. ఇందులో లా అండ్ ఆర్డర్ సెక్టార్లు 25 ఉన్నాయి. వీటిలో మూడు శాఖల సిబ్బంది ప్రతి షిఫ్టులో విధుల్లో ఉండేలా చూస్తాం.
- వీఐపీలు ఈసారి కొండపైకి తమ వాహనాలు తీసుకుపోకుండా పున్నమి ఘాట్ వరకే అనుమతిస్తాం. అక్కడి నుంచి దేవస్థానం వాహనాల్లోనే వచ్చేలా చూడాలని భావిస్తున్నాం. దీనిపై దేవాదాయ శాఖ మంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం.
- ఎటువంటి టిక్కెట్లు లేకుండా రాజమార్గంలో చాలా మంది అమ్మవారి దర్శనం చేసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీనికి అడ్డుకట్ట వేసి వీవీఐపీ పాసులు జారీ చేస్తాం. దీని కోసం మొబైల్ యాప్ కూడా రూపొందించాం. దీనికి ప్రభుత్వ ఆమోదం తీసుకోవాల్సి ఉంది.
- ట్రాఫిక్ రద్దీని నియంత్రణకు ఈసారి పశ్చిమ బైపాస్‌ను కూడా ఉపయోగించుకోవాలన్న ఆలోచన ఉందని సీపీ రాజశేఖర్‌బాబు వివరించారు.

సామాన్య భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు
ఈసారి రాజమార్గం దర్శనాలకు అడ్డుకట్ట
అమ్మవారి ఉత్సవాల ఏర్పాట్లపై సీపీ, కలెక్టర్

కెనాల్‌రోడ్డులో క్యూలైన్లు సిద్ధం

కృష్ణవేణి ఘాట్‌లో స్నానాలు, దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు

దసరా వేళ.. బదిలీల గోల

ఈనాడు, అమరావతి

గత ఏడాది ఇదే తీరుతో గందరగోళం
పండగ ముందు భారీగా సిబ్బంది కదలిక

దుర్గగుడి దసరా ఉత్సవాలను ఈ ఏడాది రాష్ట్ర పండుగగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉత్సవాల నిర్వహణ విషయంలో ఎక్కడా రాజీపడకుండా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లు చివరి దశకు చేరిన ఈ సమయంలో ఆలయంలోని కీలక విభాగాల్లోని 18 మంది సిబ్బందిని దుర్గగుడి నుంచి రాష్ట్రంలోని వివిధ దేవస్థానాలకు బదిలీ చేశారు. ఇంజినీరింగ్, పరిపాలన సహా అన్ని విభాగాల్లోనూ వీరు అత్యంత కీలకంగా దసరా ఉత్సవాల ఏర్పాట్లలో పాల్గొంటున్న వారే. ఇంత హడావుడిగా వీరిని ఇక్కడి నుంచి పంపించాల్సిన అవసరం ఏముందనేది ప్రశ్నార్థకంగా మారింది. గత ఏడాది కూడా సరిగ్గా ఇలాగే దసరాకు ముందు ఆలయ ఈవోను బదిలీ చేయడంతో నిర్వహణలో అనేక ఇబ్బందులు, గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

విజయవాడ దుర్గగుడిలో జరిగే తొమ్మిది రోజుల దసరా వేడుకలకు దేశవిదేశాల నుంచి 13-15లక్షల మంది భక్తులు తరలివస్తారు. ప్రతి రోజూ లక్షల మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. భక్తుల దర్శనాలకు క్యూలైన్ల దగ్గర నుంచి లక్షల సంఖ్యలో లడ్డూ ప్రసాదం తయారీ, అన్నదానం, కేశఖండనశాల, ఘాట్లు, అమ్మవారి నిత్య అలంకారాలు, ప్రముఖులకు దర్శన ఏర్పాట్లు.. ఇలా ఉద్యోగులు విధుల్లో తలమునకలై ఉంటారు. ఉత్సవాలకు నెల రోజుల ముందు నుంచి నిర్వహణ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో ఆలయంలోని కీలక విభాగాల్లో ఉన్న పాత సిబ్బందిని భారీగా ఇక్కడి నుంచి పంపించేసి కొత్తగా ఎక్కడెక్కడి నుంచో తీసుకొచ్చి వేడుకలను నిర్వహించడం.. కత్తిమీద సాములాంటిదే. అయినా దేవాదాయ శాఖ అధికారులు ఏటా ఇదే పొరపాటు చేస్తున్నారు. గతేడాది దసరా వేడుకల ఏర్పాట్లలో తలమునకలై ఉండగా ఈవో భ్రమరాంబను బదిలీ చేశారు. కొత్తగా వచ్చిన ఈవోకు అసలు ఇక్కడ ఏం జరుగుతోందనేది తెలిసేలోగానే వేడుకలు ముగిసిపోయాయి. భక్తులు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. దర్శనాలకు గంటల తరబడి క్యూలైన్లలో నిలిచిపోవడం, ప్రసాదాలు, అన్నదానం సహా ఏవీ సరిగా జరగలేదు. కనీసం ఏర్పాట్లు కూడా సరిగా చేయలేదంటూ భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

ఎందుకింత హడావుడి..

దుర్గగుడిలో పనిచేసే ఈఈ, ఏఈ, ఏఈవో, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ ఈ నెల 22న దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దసరా నేపథ్యంలో వీరి సేవలు దుర్గగుడిలో అవసరమున్నాయని, ఉత్సవాల తర్వాత రిలీవ్ చేస్తామంటూ ఈవో కార్యాలయం నుంచి విజ్ఞప్తి చేస్తూ లేఖను సైతం పంపించారు. కానీ ఈ నెల 28న వరుసగా ఒకదాని వెంట మరొకటి రెండు ఉత్తర్వులను దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం విడుదల చేసింది. బదిలీ చేసిన సిబ్బందిని వెంటనే రిలీవ్ చేసి పంపించేయాలంటూ ఒక దానిలో సూచించారు. ఈ సిబ్బంది సేవలు దసరా ఉత్సవాలకు అక్టోబరు 3 నుంచి 12 వరకు డిప్యుటేషన్‌పై వాడుకోవచ్చని మరో దానిలో సూచించారు. దీనివల్ల రిలీవ్ చేసి పంపించేసిన సిబ్బంది.. ఆయా ఆలయాలకు వెళ్లిపోయి.. నాలుగు రోజుల తర్వాత మళ్లీ వచ్చి డిప్యుటేషన్‌పై ఉత్సవాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఉత్సవాల ఏర్పాట్లు కీలక దశలో ఉన్న ఈ సమయంలోనే సిబ్బంది అవసరం ఎక్కువ ఉంటుంది. అలాంటిది పనులు జరుగుతున్నప్పుడు పంపించేసి.. తర్వాత మళ్లీ రప్పించమంటూ ఎందుకు, ఈ నాలుగు రోజుల వ్యవధి కోసం హడావుడిగా ఎందుకు ఆదేశాలు జారీ చేశారనేది అధికారులకే తెలియాలి. ప్రస్తుతం వీరందరినీ దుర్గగుడి నుంచి రిలీవ్ చేసి పంపించేశారు. పనులను పర్యవేక్షించే ఒత్తిడి ఆలయంలోని మిగతా సిబ్బందిపై ప్రస్తుతం పడింది.

గుంతల దారి.. మార్చాలి మరి..

జాతీయ రహదారి నుంచి శ్రీశక్తి కల్యాణ మండపం మీదుగా ప్రసాదంపాడుకు వెళ్లే రోడ్డు మొత్తం గుంతలమయంగా తయారైంది. కి.మీ మేర దూరంలో గుంతల మధ్యలో రోడ్డు ఎక్కడుందో భూతద్దం పెట్టి వెతకాల్సిందే. వాహనదారులు ఈ గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారు.
– ఈనాడు, అమరావతి

1.09లక్షల మంది.. రూ.173.69 కోట్లు

- 90శాతం ఖాతాల్లో పడిన పరిహారం
- 10 శాతం మందికి బ్యాంకుల్లో సమస్య
- నేడు అవన్నీ పరిష్కరించి.. నగదు జమ

ఈనాడు డిజిటల్, అమరావతి: 'విజయవాడ ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని 1.09 లక్షల మంది బాధితుల ఖాతాల్లో రూ.173.69 కోట్లు జమయ్యాయి. దీంతో 90 శాతం పరిహారం అందించడం పూర్తయింది. మిగిలిన 10 శాతం మంది బ్యాంకు ఖాతాల్లో సమస్యలు ఉన్నాయి. వారికి సోమవారం నగరపాలక సంస్థ అధికారులు బ్యాంకులకు వెళ్లి సమస్యలు పరిష్కరించి పరిహారం అందేలా కృషి చేస్తారు' అని కలెక్టర్ జి.సృజన వెల్లడించారు. 'ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా కచ్చితంగా ఆర్థిక సహాయం అందుతుంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మరో 8వేల మంది ఖాతాలకు సోమవారం డీబీటీ ద్వారా ఖాతాల్లో పరిహారం అందనుంది. ఇంకా 4,315 బాధిత కుటుంబాలకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో సమస్యలు ఉన్నాయి. సమస్యలున్న వరద బాధితులు తమ ఖాతాలను సోమవారం సరిచేసుకుంటే సాయంత్రానికి పరిహారం జమవుతుంది. ఏ ఒక్క బాధితుడూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. నష్టపోయిన ప్రతి కుటుంబానికీ తప్పనిసరిగా పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటివరకు నగరంలో ముంపునకు గురైన ఇళ్లకు సంబంధించి 75,427 కుటుంబాలకు, 3,149 మంది ఆటోవాలాలకు, 30,722 మంది ద్విచక్ర వాహనదారులకు, 431 తోపుడు బండ్లకు పరిహారం అందించామని' కలెక్టర్ వెల్లడించారు.

రోడ్లకు నిధులు.. కదిలిన బిల్లులు

ప్రభుత్వ ఆదేశాలతో అధికారుల కార్యాచరణ

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్లలో రహదారులను తీవ్రంగా నిర్లక్ష్యం చేసింది. కనీసం గుంతలు పూడ్చిన దాఖలాలు కూడా లేవు. దీంతో రోడ్లన్నీ క్రమేపీ అడుగులోతు గుంతలతో అధ్వానంగా తయారయ్యాయి. కేవలం రహదారులపై ఏర్పడిన గుంతల కారణంగానే అనేక ప్రమాదాలు జరిగాయి. వివిధ ప్రాంతాల్లో పలువురు మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. దీంతో రహదారులను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతంలో ప్రతిపాదించిన రోడ్ల మరమ్మతులకు సంబంధించి నిధులు విడుదల చేయాలని, చేసిన పనుల బిల్లులు ఆన్‌లైన్ చేయాలని ఆదేశించింది. దీంతో ఆర్‌అండ్‌బీ అధికారులు ఆ దిశగా కార్యాచరణ చేపట్టారు.

ధ్వంసమైన రోడ్లు కి.మీ.లలో
రాష్ట్ర హైవే రోడ్లు : 50
అత్యవసర మరమ్మతులు అవసరమైనవి: 27.66
జిల్లా మేజర్ రోడ్లు: 162
అత్యవసర మరమ్మతులు అవసరమైనవి: 119
మంజూరైన నిధులు రూ.14 కోట్లు

వరదలకు ముందే 212 కి.మీ మేర ధ్వంసం

జిల్లా వ్యాప్తంగా ఆర్‌అండ్‌బీ పరిధిలో రహదారులు 1500 కి.మీ మేర ఉండగా చాలా రోడ్లు పాడైపోయాయి. బందరు నగరంలోని శివగంగ నుంచి కృష్ణా విశ్వవిద్యాలయం మీదుగా మండల పరిధిలోని కోన గ్రామానికి వెళ్లే రహదారితో పాటు పెడన మండలంలోని చెన్నూరు నుంచి ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలంలో శింగరాయపాలెం వరకు రోడ్డు, పెడన మండలంలోని చేవెండ్ర నుంచి గుడ్లవల్లేరు మండలంలోని కవుతరం వెళ్లే రహదారి, అవనిగడ్డ నుంచి కోడూరు వెళ్లే రహదారి, గుడివాడ నుంచి కంకిపాడు వెళ్లే రహదారి, ఆర్‌అండ్‌బీ పరిధిలోని అనేక రహదారులు పాడైపోయాయి.అంతంతమాత్రంగా ఉన్న రోడ్లు కూడా వర్షాల కారణంగా అగాధాలుగా మారుతున్నాయి. తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా కనీసం మరమ్మతులు చేయకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలా వివిధ ప్రాంతాల్లో 212 కి.మీ మేర రోడ్లు వరదలకు ముందే ధ్వంసమయ్యాయి.

వరదలకు ముందు చేసిన ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. వరదల కారణంగా జిల్లాలో ఆర్‌అండ్‌బీ రోడ్లు 85.54 కి.మీ మేర ధ్వంసమైనట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఆ రోడ్లకు రూ.68.65 కోట్ల నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి నివేదించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు సంబంధించి గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేయడానికి వారు వెనుకంజ వేసే పరిస్థితులు నెలకొన్నాయి. వైకాపా ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల కోసం గుత్తేదారులు గతంలోనే అనేకసార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. కొందరు బకాయిల కోసం న్యాయస్థానాలను ఆశ్రయించిన ఉదంతాలు కూడా ఉన్నాయి. వారి సమస్యలు పరిష్కరించడంతోపాటు ప్రస్తుతం చేపట్టాల్సిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. దీనిలో భాగంగానే జిల్లాలో ఆర్‌అండ్‌బీ పరంగా గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.93 కోట్లు ఉన్నట్లుగా గుర్తించారు. వాటిని అన్నింటినీ ఆన్‌లైన్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో దాదాపు రెండేళ్లుగా ఎదురు చూస్తున్న బిల్లులు వస్తాయని గుత్తేదారులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

రూ.93 కోట్ల బిల్లులు చెల్లించేందుకు చర్యలు

మచిలీపట్నం– పోతేపల్లి మార్గం గుంతలమయం

అధ్వానంగా కృష్ణావిశ్వవిద్యాలయ రహదారి

అధికారులు ఏమన్నారంటే..

'గతంలో చేసిన ప్రతిపాదనలకు సంబంధించిన నిధులు విడుదల అయ్యాయి. అవన్నీ టెండరు దశలో ఉన్నాయి. త్వరితగతిన ఆ ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించిన బిల్లులను కూడా ఆన్‌లైన్ చేశాం. త్వరలోనే వారికి కూడా నిధులు జమ అవుతాయని' ఆర్‌అండ్‌బీ అధికారులు అన్నారు.

అమ్మా.. మేమేం పాపం చేశాం

- ఇద్దరు పిల్లలతో కాలువలోకి దూకిన తల్లి
- నాలుగు నెలల చిన్నారి మృతి
- మిగిలిన ఇద్దరు గల్లంతు

కుమార్తె జాస్వితో తల్లి సుధారాణి

పటమట (విజయవాడ), న్యూస్‌టుడే

పోలీసుల వివరాల ప్రకారం.. కుటుంబ కలహాల నేపథ్యంలో ముక్కుపచ్చలారని ఇద్దరు పిల్లలతో సహా తల్లి బందరు కాలువలో దూకింది. నాలుగు నెలల చిన్నారి మృతి చెందగా.. మిగిలిన ఇద్దరు గల్లంతయ్యారు. గుంటూరు శారదా కాలనీలో నివాసం ఉంటున్న టి. తిరుపతిరావు రోజువారీ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అతనికి భార్య సుధారాణి(23), కుమార్తెలు జాస్వి (18 నెలలు), బ్లేసి (4 నెలలు) ఉన్నారు. శనివారం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆదివారం ఉదయం తిరుపతిరావు తన భార్య, పిల్లలతో కలిసి విజయవాడ కృష్ణలంక కానూనగర్‌లో ఉంటున్న తన సోదరుడు కోటేశ్వరరావు ఇంటికి వచ్చారు. కృష్ణలంకలో మళ్లీ ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తరువాత తిరుపతిరావు బయటకు వెళ్లగా, సుధారాణి ఇద్దరు చిన్నారులను తీసుకొని స్కూబ్రిడ్జి వద్దకు చేరుకుంది. ముందు పిల్లలను బందరు కాలువలో పడేసి తానూ దూకేసింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పటమట సీఐ పవన్ కిషోర్ సిబ్బందితో సహా వచ్చి బ్లేసి (4నెలలు)ని వెలికితీశారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గల్లంతైన మిగిలిన ఇద్దరి కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రాత్రి వరకు గాలించాయి.

ఎన్డీఆర్ఎఫ్ బృందాల గాలింపు

ఆ తల్లి ఇద్దరు ఆడ పిల్లలకు జన్మనిచ్చింది. నవమాసాలు మోసి కని పెంచింది. అల్లారుముద్దుగా చూసుకుంది. కంటికి రెప్పలా కాపాడుకుంది. వారే తన సర్వస్వం అనుకుంది. ఇంటికి వెలుగుగా భావించింది. పిల్లలతో సంతోషంగా గడుపుతున్న వేళ భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు రేగాయి. క్షణికావేశంలో చేయరాని తప్పు చేసిందా తల్లి. చిన్నారులతో సహా తానూ నీటిలోకి దూకేసింది. 'పాప'ం పసి వాళ్లు... నీటిలో పడి ఎలా విలవిల్లాడిపోయారో..! ఊపిరి ఆడక ఎంత ఉక్కిరిబిక్కిరి అయ్యారో...అభం శుభం తెలియని పిల్లలు తల్లిదండ్రుల కోపతాపాలకు అగమయ్యారు. ఈ హృదయవిదారక ఘటన విజయవాడలో చోటుచేసుకుంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

కుదేలైన చెరకు అభివృద్ధి మండళ్లు

- వెంటాడుతున్న నిధుల కొరత
- ప్రభుత్వ చేయూతతోనే ప్రయోజనం

ఉయ్యూరు, న్యూస్‌టుడే

ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన చెరకు అభివృద్ధి మండళ్లు(సీడీసీ) నిధుల కొరతతో కుదేలయ్యాయి. చెరకు రైతుల కోసం రూపొందించిన ఈ మండళ్లు ఇతరేతర పంటలపరంగానూ అన్నదాతలకు ఎంతో ప్రయోజనం కలిగించేవి. ప్రస్తుతం నిధులు లేకపోవడంతో సాగుదారులకు సీడీసీ పరంగా అందే చేయూత కుంటుపడింది. దాంతో కర్షకులు ఇబ్బంది పడుతున్నారు. చక్కెర కర్మాగార యాజమాన్యం, రైతులు నష్టపోయే పరిస్థితులను ఎదుర్కొంటున్న తరుణంలో సీడీసీకి చారి వాటా సొమ్ముతోపాటు ప్రభుత్వ పరంగా ఆర్థిక చేయూత అందితే వేలాది మంది రైతు ప్రయోజనాల్ని కాపాడినట్లవుతుంది.

★★ సీడీసీలో నిధుల కొరత రైతు ప్రయోజనాలపై ప్రభావం పడింది. చెరకు సాగు చేసే రైతులు పంట మార్పిడితో వివిధ పంటల్ని అదే భూమిలో సాగు చేస్తుంటారు. గతంలో సీడీసీ పరంగా అందే చేయూత సాగుదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండేది. ప్రస్తుతం చెరకు అభివృద్ధి మండళ్లు కేవలం క్రిమిసంహారక, కలుపు మందుల అందజేతకే పరిమితమైంది. విస్తీర్ణం తగ్గడంతో యాజమాన్యం, రైతుల వాటా గణనీయంగా పడిపోయింది.

★★ ఉమ్మడి కృష్ణాజిల్లాలో మొత్తం 24 మండలాల్లోని 225 గ్రామాల్లో 5179 మంది రైతులు చెరకు సాగు చేస్తున్నారు. వీరందరూ ఆ పంట సాగు అనంతరం పంట మార్పిడిగా వివిధ పంటల్ని పండిస్తారు. సీడీసీ ద్వారా పొందిన ప్రయోజనం ఆయా పంటల సాగుకు కూడా ఉపయోగపడేవి.

ఉయ్యూరులోని సీడీసీ కార్యాలయం

మూడేళ్లుగా సీడీసీ నిధులు

వివరం	2021-22	2022-23	2023-24
రైతుల సంఖ్య (ఉమ్మడి కృష్ణా)	5437	5490	5179
గానుగాడిన చెరకు (మెట్రిక్ టన్నుల్లో)	4,21,199	4,68,743	4,36,469
ఉయ్యూరు సీడీసీ పరిధిలో (మె.ట)	3,03,726	3,26,174	3,15,812
సమకూరిన నిధులు	రూ. 24,29,815	రూ.26,09,395	రూ.25,26,497
లక్ష్మీపురం సీడీసీ పరిధిలో (మె.ట)	26,190	28,764	17,036
సమకూరిన నిధులు	రూ. 2,09,525	రూ. 2,30,113	రూ.1,36,289
హనుమాన్‌జంక్షన్ పరిధిలో (మె.ట)	91,281	1,13,504	1,03,620
సమకూరిన నిధులు	రూ. 7,30,255	రూ. 9,08,036	రూ.8,28,965

ప్రభుత్వ చేయూత అవసరం...

ప్రభుత్వం నుంచి కూడా కొన్ని నిధులు అందిస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. సీడీసీని చక్కెర శాఖ విభాగం పర్యవేక్షిస్తుంది. వ్యవసాయాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం కూడా ఎంపీ, ఎమ్మెలే నిధుల్లో నుంచి కొంత, నేరుగా ప్రభుత్వ నిధులు కొంత అందిస్తే బాగుంటుందని అన్నదాతలు అభిప్రాయపడుతున్నారు.

అంతకు ముందు దాని ద్వారా ఎడ్ల బండ్లు, ఎడ్లు, అంతర్గత రోడ్ల అభివృద్ధి, అంతర్గత పంట కాలువల మరమ్మతులు, కల్వర్టుల నిర్మాణం, చీడపీడల నివారణ, కలుపు మందులు, పచ్చిరొట్ట ఎరువులు, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, పాము కాటు మందు, పంపు సెట్లు, మోటార్లు, పీవీసీ పైపులు, పవర్, లైవాన్, బ్యాటరీ స్ప్రేయర్లు, జూనియర్, సీనియర్స్ ఫోన్స్, కల్టివేటర్లు వంటి ఇతరేతర వ్యవసాయ పరికరాలు రాయితీపై అందజేసేవారు. అవి ఒక్క చెరకు పంటకే కాకుండా ఇతర పంటలకు కూడా ఉపయోగపడేవి. ప్రస్తుతం ఆ సౌకర్యాలు, సదుపాయాలు కరవయ్యాయి. చెరకు అభివృద్ధి మండళ్ల నిధిగా చెరకు రైతు టన్నుకు రూ. 4, యాజమాన్యం రూ. 4 అందిస్తుంది. ప్రస్తుతం చెరకు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా సీడీసీ నిధులు తగ్గిపోయాయి.

నిధుల లేక సేవలు తగ్గాయి

చెరకు సాగు తగ్గడంతో సీడీసీకి నిధులు కరవయ్యాయి. దాంతో రైతులకు అందాల్సిన సేవలు సైతం తగ్గిపోయాయి. 2023-24 క్రషింగ్ సీజన్‌లో రూ. 34.95 లక్షలు నిధులు సమకూరాయి. అందులో కార్యాలయ సిబ్బంది జీతాలు, విద్యుత్తు, వాహన ఇతరేతర ఖర్చులుగా రూ. 21 లక్షలు ఖర్చు కాగా మిగిలింది అభివృద్ధికి వినియోగించాం.

- ముత్యాలు, డిప్యూటీ కేన్ కమిషనరు

పట్టభద్రులూ.. ఓటు నమోదు చేసుకోండి

రేపటి నుంచి నవంబరు 6 వరకు దరఖాస్తుకు అవకాశం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితాకు ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఓటరు నమోదు ప్రక్రియకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఆ మేరకు ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న కె.ఎస్.లక్ష్మణ రావు పదవీ కాలం 2025, మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా ప్రక్రియ అక్టోబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానుంది.

ఓటర్ల జాబితా షెడ్యూల్ ఇలా..

- ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల.
- 2024, అక్టోబర్ 1 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు ఓటరు దరఖాస్తులు స్వీకరిస్తారు.
- నవంబర్ 23న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితా ప్రకటన.
- నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ.
- డిసెంబర్ 25 నాటికి అభ్యంతరాల పరిష్కారం.
- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన.

నమోదు ఎలాగంటే...

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు గుంటూరు జిల్లా అధికారి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు. గతంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు నమోదు చేసుకున్న ఓటు ప్రస్తుతం ఉండదు. వారు కూడా కచ్చితంగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందే. 2021, అక్టోబర్ నాటికి పట్టభద్రులైన వారు ఓటరుగా నమోదయ్యేందుకు అర్హులు. దరఖాస్తులు మండల కేంద్రాల్లోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో అందించవచ్చు. లేకుంటే ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి ఫారం18, 19ని నమోదు చేసి ఓటరుగా నమోదయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలి.

రిమాండ్ ఖైదీలతో మాట్లాడుతున్న జిల్లా జడ్జి అరుణ సారిక

ఖైదీల వసతులపై ఆరా

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పాన్ ఇండియా క్యాంపైన్‌లో భాగంగా గన్నవరం ఉప కారాగారాన్ని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్‌పర్సన్, జిల్లా జడ్జి అరుణ సారిక ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల లీగల్ సర్వీసెస్ ఛైర్‌పర్సన్, సబ్ కోర్టు జడ్జి జయలక్ష్మి, సంఘ కార్యదర్శి బాబునాయక్‌తో కలిసి రిమాండ్ ఖైదీలకు అందిస్తున్న వసతుల గురించి ఆడిగి తెలుసుకున్నారు. సబ్ జైలర్ రాంబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీఎస్ఆర్ మూర్తి, ప్యానెల్ అడ్వకేట్ భగీరథి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సహకారంతో ఆర్టీసీ అభివృద్ధికి కృషి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఉద్యోగులను సమన్వయం చేసుకుని అందరి సహకారంతో ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తానని కొనకళ్ల నారాయణరావు అన్నారు. ఆయన ఆర్టీసీ ఛైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఏపీపీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఆదివారం మచిలీపట్నం వచ్చి అభినందనలు తెలిపారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు, ఉపాధ్యక్షుడు మంద పాటి శంకరరావు, ఉపప్రధాన కార్యదర్శులు జి.నారాయణరావు, పి. భానుమూర్తి, వివిధ ప్రాంతాలకు చెందిన సంఘ నాయకులు వై.శ్రీనివాసరావు, వైవీ రావు, జె.రాజేష్, టీఎస్ఆర్ గోపాలం, పరుచూరి శ్రీను తదితరులు పాల్గొని గజమాలతో కొనకళ్ల సోదరులను సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం తరువాత ఎదుర్కొంటున్న సమస్యలను కొనకళ్లకు వివరించారు. ఉద్యోగులకు నిలిపేసిన నైట్‌ఔట్ అలవెన్సులు పునరుద్ధరించాలని, ఉద్యోగుల భద్రతపై తెదేపా హయాంలో ఇచ్చిన ఉత్తర్వులను వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందని, దానిని అమలు చేయాలని తదితర సమస్యలు వివరించారు. రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్ర కొనకళ్లను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

కొనకళ్ల సోదరులను సత్కరిస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

3 నుంచి జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని సీహెచ్ఆర్‌కే వీఎంసీ ఇండోర్ స్టేడియం, సాయి సందీప్ బ్యాడ్మింటన్ అకాడమీల్లో వచ్చే నెల 3 నుంచి 11వ తేదీ వరకు 'యోనెక్స్-సన్‌రైజ్ కలగర నాగబాబు స్మారక ఆలిండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తామని రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం(ఏపీబీఏ) కార్యదర్శి పోలినేని అంకమ్మచౌదరి తెలిపారు. నగరానికి చెందిన ఆడిటర్ నాగబాబు కృష్ణా జిల్లా బ్యాడ్మింటన్ సంఘానికి ఎనలేని సేవలు అందించారని, అందుకే టోర్నీకి ఇటీవల స్వర్గస్థులైన ఆయన పేరు పెట్టామని చెప్పారు. జాతీయ బ్యాడ్మింటన్ సంఘం(బీఏఐ) వరుసగా రెండో ఏడాది రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘానికి ర్యాంకింగ్ టోర్నీ కేటాయించిందన్నారు. అండర్-15, 17 కేటగిరీల్లో నిర్వహించే ఈ టోర్నీలో సుమారు 1,500 మంది షట్లర్లు తలపడతారని తెలిపారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందిపుచ్చుకోవాలని భారత రెండో వ్యోమగామి కెప్టెన్ తోట కూర గోపిచంద్ అన్నారు. వానపాముల గ్రామంలోని విశ్వభారతి వైజ్‌వుడ్స్ పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు మేధోమదన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ విద్యార్థులకు ప్రేరణ కలిగించే అంశాలను వివరించారు. పైలట్లకు శిక్షణ ఇచ్చిన ఆర్.టి. గురు ఆఫ్ ఇండియా కెప్టెన్ రవీంద్ర షరావత్, విస్తారా జెట్ ఎయిర్‌లైన్స్ ప్రధాన అధికారి రిచర్డ్, అధికారి రెనీ, ఎన్‌టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ డా. రాజగోపాల్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విశ్వభారతి విద్యాసంస్థల ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, డైరెక్టర్లు ఆర్.మంజుల, ఆర్.ప్రణీత్ అతిథులు, వక్తలకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ప్రిన్సిపల్ సునీత తదితరులు పాల్గొన్నారు.

వ్యోమగామి గోపిచంద్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

పట్టభద్రుల ఎమ్మెల్సీ వైకాపా అభ్యర్థిగా గౌతమ్‌రెడ్డి

పామర్రు, న్యూస్‌టుడే: గుంటూరు, ఉమ్మడి కృష్ణా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పుంగనూరు గౌతమ్‌రెడ్డిని వైకాపా అధినేత జగన్ ఎంపిక చేశారని ఆ పార్టీ అధికార ప్రతినిధి శైలే అనిల్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక వైకాపా కార్యాలయంలో గౌతమ్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గౌతమ్‌రెడ్డి విజయానికి పార్టీ శ్రేణులు కృషిచేయాలన్నారు.

ట్రాఫిక్ పోలీస్ ఔట్ పోస్టు నేడు ప్రారంభం

పెనమలూరు, న్యూస్‌టుడే : వందడుగుల రహదారి ప్రారంభంలో బందరు రోడ్డు పక్కనే నిర్మించిన పెనమలూరు పోలీస్ ఔట్ పోస్టు కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించనున్నారు. ఈ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ గంగాధరరావు, ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌లు ప్రారంభించనున్నారు. సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రారంభోత్సవానికి సిద్ధమైన ట్రాఫిక్ పోలీస్ ఔట్ పోస్టు

చారిత్రక చిహ్నం.. పరిరక్షించుకుందాం..

అభివృద్ధికి దూరంగా అంబేడ్కర్ నడయాడిన ప్రాంతం

అంబేడ్కర్ భవన్

న్యూస్‌టుడే, గుడివాడ గ్రామీణం

అంబేడ్కర్ భవనం.. ఈ పేరుతో గల గుడివాడ శ్రీరామపురంలోని అలిమేలాంబ బాలికల వసతి గృహ సముదాయాన్ని 1944, సెప్టెంబరు 30న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ప్రారంభించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా ఆదిమాంధ్ర సంఘం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి పోరాటాలు చేసింది. 2004లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా జీవో నంబరు 37తో రూ.25 లక్షల నిధులు విడుదల చేశారు. ఈ నిధులతో అంబేడ్కర్ నడయాడిని ఈ ప్రదేశంలో ఆదిమాంధ్ర సంఘం ప్రతినిధులు అంబేడ్కర్ భవనం నిర్మించడానికి రంగం సిద్ధం చేశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన వైఎస్.రాజశేఖరరెడ్డి 24 మార్చి, 2005న రూ.25 లక్షల అంచనాతో నిర్మాణ పనులు ప్రారంభించి రెండంతస్తులతో భవనం నిర్మించారు. అయినప్పటికీ కొన్ని పనులు అసంపూర్తిగానే మిగిలాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం నిధులు విడుదల చేసి భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించాలని దళిత సంఘాలు కోరుతున్నాయి.

1944లో అంబేడ్కర్ ఆవిష్కరించిన శిలాఫలకం

అంబేడ్కర్ భవన్‌కు తరలిరండి

స్వాతంత్ర్యానికి పూర్వం డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ నడయాడిన ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు సోమవారం గుడివాడలోని అంబేడ్కర్ భవన్‌కు తరలి రావాలని కృష్ణా జిల్లా ఆదిమాంధ్ర సంఘం అధ్యక్షుడు పొంగులేటి జయరాజు పిలుపునిచ్చారు. స్థానిక భవన్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఎస్పీ నాయకుడు దారం కరుణాకర్ మాట్లాడుతూ బుద్ధుడు, బోధిసత్వుడు, అంబేడ్కర్ లాంటి మహోన్నత వ్యక్తులను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. బొడ్డు విల్సన్ బాబు, సదర్ల చిన స్వామి, బెజ్జం సువర్ణ రాజు, రేమల్లి నీలాకాంత్, నీలం ప్రబాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకర ప్రయాణం విషాదాంతం

ఎదురెదురుగా ఆర్టీసీ బస్సు, టాటా ఏస్ ఢీ ✦ ఇద్దరి దుర్మరణం ✦ 8 మందికి తీవ్రగాయాలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : అప్పటి వరకు ఆహ్లాదకరంగా సాగిన వారి ప్రయాణంలో విషాదం నెలకొంది. పది నిమిషాల్లో ఇళ్లకు చేరుతామనుకునే లోగా రోడ్డు ప్రమాదం రూపంలో ఇద్దరిని మృత్యువు కబళించగా 8మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రేపల్లె పట్టణ పోలీసుల కథనం ప్రకారం మండలంలో పెదఅరవపల్లి గ్రామానికి చెందిన మాతంగి గంగాధర్ (42) పెదనాన్న వర్ధంతి శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారు, కొందరు బంధువులు, కుటుంబ సభ్యులు మొత్తం 10మంది ఆహ్లాదంగా గడిపేందుకు కృష్ణాజిల్లా మచిలీపట్నం మంగినపూడి బీచ్‌కు గంగాధర్ సొంత టాటాఏస్ (సరకు రవాణా వాహనం)లో వెళ్లి సాయంత్రానికి తిరుగు పయనమయ్యారు. వారి వాహనం పులిగడ్డ పెనుమూడి వారధిపై ప్రయాణిస్తుండగా చీరాల నుంచి మచిలీపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో టాటా ఏస్ స్టీరింగ్ మధ్యలో నలిగి గంగాధర్ అక్కడికక్కడే మృతిచెందాడు. గాయపడిన దోనేపూడి రాజేష్ (ఊలపాలెం), గురవయ్య, అమ్ములు (తండ్రీకూతురు, తెనాలి), శ్యామ్ (20, పెడన, గంగాధర్ మేనల్లుడు), దున్నా శ్రావ్య, కల్యాణ్ బాబు (గంగాధర్ కుమార్తె, అల్లుడు)ను అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శ్యామ్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మనోజ్, రత్నకుమారి (గంగాధర్ కుమారుడు, భార్య, కుమార్తె), సౌజన్య (తెనాలి)ను రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. రేపల్లె నుంచి క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద స్థలాన్ని డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ మల్లికార్జునరావు పరిశీలించి వివరాలు సేకరించారు. గంగాధర్ మృతదేహాన్ని యాన్ని పోస్ట్‌మార్టం కోసం రేపల్లె వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రమాద సమాచారంతో పెదఅరవపల్లి గ్రామం దుఃఖ సాగరంలో మునిగిపోయింది.

గంగాధర్ (పాత చిత్రం)



ప్రమాదంలో నుజ్జయిన వాహనం

ధ్వంసమైన ఆర్టీసీ బస్సు ముందు భాగం

చౌక బియ్యం లారీ పట్టివేత

మాఫియా ముఠా కోసం గాలింపు

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లాలో గత అయిదేళ్లుగా దళారుల ద్వారా రేషన్ బియ్యం కొనుగోలు చేసి కాకినాడకు తరలించే మాఫియాకు చెందిన లారీని 25 టన్నుల బియ్యంతో ఆదివారం గుడివాడ టూటౌన్ పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు పరిశీలిస్తే.. మాఫియా ముఠా కొందరు బియ్యం కొనే వారిని నియమించుకొని గుడివాడలో రేషన్ బియ్యం పంపిణీ వాహనాలు, టీపీఎస్ మోపెడ్ల ద్వారా ప్రతి నెలా కిలో రూ.8, రూ.10 చొప్పున బియ్యం కొనుగోలు చేస్తారు. వాటిని ఒక చోటుకు చేర్చి సంచులు మార్చి లారీల ద్వారా కాకినాడకు తరలిస్తున్నారు. దీంతోపాటు బియ్యాన్ని మిల్లులో పాలిష్ పట్టించి అధిక రేటుకు అమ్మేస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారంలో సిద్ధ హస్తుడైన పామర్రుకు చెందిన గొట్టాపు రమేష్‌బాబుపై ఇప్పటికే ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో పలు కేసులున్నట్లు తెలుస్తోంది. గుడివాడలో ఆదివారం పట్టుబడిన లారీ కూడా అతడికి చెందినదే. లారీని టూటౌన్ ఎస్ఐ పూడి నాగరాజు అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. ఆ బియ్యాన్ని తాహసీల్దారు రామకోటేశ్వరరావుకు అప్పగించి ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. ఈకేసులో లారీ డ్రైవర్ పెద్దిరెడ్డి రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి సేకరించిన సమాచారం మేరకు గుడివాడకు చెందిన పెద్ది అర్జున రావు, శివ, గొట్టాపు రమేష్ బాబుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వారందరిపైనా పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుడివాడలో చౌక బియ్యం అక్రమ వ్యాపారం అరికట్టాలంటే ముందుగా పంపిణీ వాహనాల డ్రైవర్లను కట్టడి చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఆటోలు, టీపీఎస్ మోపెడ్లపై వచ్చి ఇళ్ల వద్ద కొనే వారిని అదుపులోకి తేవాల్సి ఉంది. అలాగే ఈ బియ్యం కొని పాలిష్ పట్టిన తర్వాత మార్కెట్లో అధిక ధరకు విక్రయించే మిల్లులపై కూడా తరచూ తనిఖీలు చేయాలని పలువురు కోరుతున్నారు.

బియ్యంతో పట్టుకున్న లారీ

డిసెంబరు 15న జాతీయ స్థాయి కరాటే పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర కరాటే సంఘం ఆధ్వర్యంలో డిసెంబరు 15వ తేదీన విశాఖపట్నం పోర్ట్ స్టేడియంలో మేకల విజయసారథి స్మారక జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహిస్తామని టోర్నీ నిర్వాహకుడు సీహెచ్ సతీష్‌కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 20 ఏళ్ల నుంచి జాతీయ స్థాయి కరాటే పోటీలు విశాఖలో నిర్వహిస్తున్నామన్నారు. నగరానికి చెందిన మాస్టర్ మేకల విజయసారథి ఇటీవల మరణించారని, ఆయన స్మారకార్థం ఈ ఏడాది పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టామని చెప్పారు. స్వర్గీయ విజయసారథి సోదరుడు, ప్రిన్సిపల్ శశ్వత్, సుజయ్ బయోటెక్ ఎండీ మేకల లక్ష్మీప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీల గోడపత్రిక ఆవిష్కరించారు. రాష్ట్ర కరాటే సంఘం అధ్యక్షుడు కోల ప్రతాప్, కార్యదర్శి జి.ఆనందబాలు తదితరులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada
ఈఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 – ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 – ఉ. 11
మువ్వా నేనా	ఉ. 11 – మ. 2
సత్యభామ	మ. 2 – సా. 5
లైట్ తీస్కో	సా. 5 – రా. 9
సరదాగా కాసేపు	రా. 9 – రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 – తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU eClassifieds

BUSINESS SERVICES

అంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

EDUCATION

Prabhas College, VIA. ADMS for BA, B.Com, B.Sc., (All) BBA, BCA, MA, M.Com, M.Sc., (Micro/ CHE/ Comp) MHRM, MBA, MCA & B.Ed., L.D. 30-9-24. ✆ 0866-2532525, 2533567.

ఆంధ్ర నాగార్జున యూనివర్సిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, Authorised Study & Exam Centre. ఫైనల్ 10th, ఒకే సంll లో ఇంటర్. భవ్య అకాడమి (Since: 2001). ✆ 97053 35678.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, ఆయింట్‌మెంట్స్, పెయిన్స్ పుగాకు. విజయవాడ:- శ్రీ శరణం లాక్షి పాత బస్టాండ్ ఎదురుగా, బందర్ రోడ్, ప్రతినెల 2, 16 తేదీల్లో మంగళు.

REAL ESTATE

FLAT FOR SALE

పోరంకి సెంటర్‌కి అతిదగ్గరలో 3 B/R 1680 S.F.T. సెమీ ఫర్నిష్డ్ గ్రూవ్ హౌస్, ఫస్ట్‌ఫ్లోర్ లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. ✆ 88857 78844.

JOBS

Wanted Experienced Faculties to Teach MS Office, C Language, Java, Python, Tally, SAP, Auto CAD, 3DS Max, Revit, Catia, Spoken English. Ph: 82871 81839.

కంపాడు పబ్ రిజిస్టర్ ఆఫీసు దగ్గర దస్తావేజు లేఖరి కార్యాలయంలో పనిచేయుటకు అనుభవము గల తెలుగు టైపిస్టు కావలెను ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 9963790140

హరేకృష్ణ హోండా విజయవాడ నందు వృద్ధులను / షేషబ్బీ / చంటిపిల్లలను చూడుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

త్రిసేవ్ర హోండా హైదరాబాద్ నందు వృద్ధులను / షేషబ్బీ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18 K. ✆ 85209 80099, 85208 74499.

విజయవాడలో ప్రముఖ మీడియా చానల్ నందు పనిచేయుటకు ఎడిటర్స్, యాంకర్స్, ఆఫీస్ బాయ్స్, డ్రైవర్స్ కావలెను. ✆ 90633 66783, 96182 90764.

గురునానక్‌కాలనీలోని ప్రముఖ స్వీట్ షాపు నందు పనిచేయుటకు కౌంటర్ సేల్స్‌మ్యాన్ (M / F) కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన క్యాషియర్ కావలెను. ఉ॥ 8గం॥ నుండి రాత్రి 8 గం॥ వరకు. సంప్ర: ✆ 92465 56685.

FACULTY/ TEACHERS

Wanted Teachers: English- Classes (1 to 5) Salary 10K to 15K, English - Classes (6 to 8) Salary 15K to 20K, English - Classes (8 to 10) Salary 25K to 30K. We Require Experienced and Dedicated Faculty. Contact. ✆ 79811 80033, 91767 67329.

గమనిక
ఛాసెఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఎవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

ఐక్యతతో ఉందాం.. అభివృద్ధికి కృషి చేద్దాం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : ఐకమత్యంగా ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేద్దామంటూ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్, రాష్ట్ర బీసీ సాధికారత కమిటీ సమన్వయకర్త సింహాద్రి కనకాచారి అన్నారు. ఆదివారం నగరంలోని విరాట్ విశ్వకర్మ భవన్‌లో రాపాక ఏకాంబరాచార్యులు జయంతి సందర్భంగా స్మారక పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. తమ్మోజు రామలక్ష్మణాచార్యులకు ఏకాంబరాచార్యులు స్మారక పురస్కారంతోపాటు సాహితీ విశ్వజ్ఞ బిరుదు ఇచ్చి సత్కరించారు. పులుకూరి చంద్రప్రకాశరావుకు సాహితీ విభూషణ్, యండపల్లి పాండురంగాచార్యులుకు సాహితీశ్రేష్ఠ, డీఆర్‌బీ ప్రసాదుకు సాహితీ కృషీవల్లభ, జేవీ కుమార్‌కు సాహితీ భూషణ్, కొండపి వెంకటగణేష్ బాబుకు సాహితీ కృషి పుంగవ పురస్కారాలు అందజేసి సన్మానించారు. గారపాటి గురుబ్రహ్మాచార్యులు, సంఘ రాష్ట్ర అధ్యక్షులు కోసూరి రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు చింతలూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పీవీఎస్ శ్రీనుబాబు, జిల్లా కోశాధికారి చిట్టూరి ప్రవీణ్‌కుమార్, భవిరి శంకర్‌నాథ్, ప్రభాకర్, తాతపోలు కనకమ్మ, వెంకటేశ్వరరావు, గిరిధర్ పాల్గొన్నారు.

ఏకాంబరాచార్యులు స్మారక పురస్కారం అందుకున్న రామలక్ష్మణాచార్యులుతో అతిథులు, నాయకులు

గోవు ఘోష వినుగోవిందా..

కార్యక్రమంలో భాజపా నాయకులు

మచిలీపట్నం(కోనేరుసెంటరు): వైకాపా ఐదేళ్ల పాలనలో హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా చివరకు అత్యంత పవిత్రమైన తిరుమల ప్రసాదం విషయంలో ఘోరమైన తప్పు చేసి బుకాయించాలని చూడటం హేయమని భాజపా కిసాన్ మోర్చా నాయకులు విమర్శించారు. భాజపా నాయకత్వం పిలుపు మేరకు ప్రక్షాళన పేరుతో వైకాపా నాయకులు సందర్శించిన ఆలయాలను కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గోవు ఘోష వినుగోవిందా పేరుతో శుద్ధి కార్యక్రమం చేపట్టారు. పార్టీ రాష్ట్ర నాయకులు పంతం గజేంద్రరావు, సాంబశివరావు, తదితరులు ఆలయ ప్రాంగణంలోని వెంకటేశ్వరస్వామి ఉపాలయ పరిసరాలను ఆవు పంచకంతో శుద్ధి చేశారు. గోపూజ నిర్వహించారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో సూత్రధారులు, పాత్రధారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పలువురు కిసాన్‌మోర్చా, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'జగన్‌రెడ్డికి ప్రజలే గుణపాఠం చెప్పాలి'

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే : చేసిన తప్పులు కప్పిపుచ్చుకునేందుకు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలే సరైన గుణపాఠం చెప్పాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు గొర్రెపాటి గోపిచంద్ కోరారు. శిబిడి అగ్రహారంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో నివేదికలు స్పష్టంగా ఉన్నా ప్రజలను మభ్యపెట్టేందుకు జగన్, ఆయన అనుచరగణం ప్రయత్నిస్తుండటం హేయమన్నారు. పార్టీ నాయకులు ఫణికుమార్, వంకా వెంకటేశ్వరరావు, అంజిబాబు, క్రాంతికుమార్ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణ చర్యలు పాటించండి

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : ఇటీవల కాలంలో 216 జాతీయ రహదారిపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహన చోదకులు నిబంధనలు తప్పక పాటించాలని కృత్తివెన్ను ఎస్సై ఎ.పైడిబాబు తెలిపారు. ఆదివారం 216జాతీయ రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించారు. శిరస్త్రాణం, సీట్ బెల్ట్ ప్రాధాన్యంపై చోదకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు

రేవతి : దేవర
మినీరేవతి : నరబలి
సిరికృష్ణ: దేవర
సిరివెంకట్: దేవర
రామరాజు: దేవర

చెత్తకు చోటేది.. పట్టించుకునే వారేరి?

డంపింగ్ యార్డుల తరలింపును విస్మరించిన నాటి పాలకులు

అవస్థలు పడుతున్న ప్రజలు

పెడన పట్టణంలో జాతీయ రహదారి పక్కన చెత్త కొండ

మచిలీపట్నంకార్పొరేషన్, న్యూస్‌టుడే

బందరు నగరంలోని డంపింగ్ యార్డును బందరు మండలంలోని రుద్రవరం గ్రామ శివారుకు తరలిస్తున్నాం. అక్కడ స్థల సేకరణ కూడా జరిగింది. త్వరలోనే చెత్త సమస్య పరిష్కారం అవుతుందంటూ మాటలు చెప్పిన వైకాపా పాలకులు దాని గురించి పట్టించుకోలేదు. డంపింగ్ యార్డులో చెత్త మేటవేసుకుపోయి రహదారుల పైకి వస్తోంది. దీంతో స్థానికులతోపాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

పెడన పట్టణంలోని రహదారి పక్కన ఉన్న డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామమని మాజీ మంత్రి జోగి రమేష్‌తోపాటు వైకాపా పాలకులు చెప్పారు. కనీసం పేరుకుపోయిన చెత్తను కూడా తరలించే నాథులు కనిపించడం లేదంటూ పట్టణ వాసులు వాపోతున్నారు. తాజాగా శనివారం మచిలీపట్నంలోని జడ్పీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ కార్యశాలలో కూడా పెడనకు చెందిన పలువురు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి డంపింగ్ యార్డు సమస్యతీవ్రతను వివరించి పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని మొరపెట్టుకున్నారు.

మచిలీపట్నంలో
డివిజన్‌లు: 50 • జనాభా: 1.80లక్షలు
మొత్తం ఇళ్లు: 56వేలు
రోజూ వచ్చే చెత్త: 85 టన్నులు

పెడన పట్టణంలో
వార్డులు: 23 • జనాభా: 35వేలు
మొత్తం ఇళ్లు: 9వేలు
నిత్యం పోగయ్యే వ్యర్థాలు: 20 టన్నులు

మచిలీపట్నం డంపింగ్ యార్డు వద్ద రహదారిపైకి చొచ్చుకు వస్తున్న చెత్త

ఏవేనో చెప్పారు.. ఏమీ చేయకుండా వదిలేశారు

బందరు నగరంలో చెత్తను తరలించాల్సింది పోయి అక్కడే దహనం చేస్తున్న పరిస్థితి ఉంది. పొగతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వర్షం పడితే చెత్త కుళ్లిపోయి వాసన వస్తుండటంతో పరిసర ప్రాంతాల ప్రజలతోపాటు ఎస్ఎన్ గొల్లపాలెం, చల్లపల్లి బైపాస్ రోడ్డు వెంబడి రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. డంపింగ్ యార్డు ఏర్పాటుకు రుద్రవరంలో 16 ఎకరాలు స్థలాన్ని సేకరించామన్నారు. ప్రస్తుతం అక్కడ అనవాళ్లు కూడా లేవు. క్లాప్ కార్యక్రమం అమల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన వ్యర్థాలను వేరు చేసేందుకు మండలగూడెంతోపాటు ఆర్టీసీ కాలనీలో రాడర్ కేంద్రం సమీపంలో కేంద్రాలు ఏర్పాటు చేయడానికి స్థలం సేకరించాం, ఈ రెండు కేంద్రాలకు రూ.1.67 కోట్ల నిధులు కేటాయించామని ఊదరగొట్టారు. అది అమలు చేసిన దాఖలాలు లేవు.

పెడనలో మరింత అధ్వానం

పెడన పట్టణంలో చెత్త సమస్య మరీ అధ్వానంగా తయారైంది. మచిలీపట్నం-విస్సన్నపేట జాతీయ రహదారి పక్కనే డంపింగ్ యార్డు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వ్యర్థాలను జిందాల్‌ప్లాంట్‌కు తరలించేందుకు గతంలో ఏర్పాట్లు చేసినా ఇప్పటి వరకు అడుగు ముందుకు పడలేదు. ప్రస్తుతం అక్కడ పేరుకుపోయిన చెత్త కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. ఇటుగా ప్రయాణించే వారు కూడా అక్కడకు రాగానే ఊపిరి బిగబట్టి, ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి. ఆ పక్కనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా ఉంది. అయినా నాటి పాలకులు పట్టించుకోలేదంటూ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా డంపింగ్ యార్డుల సమస్య పరిష్కారం అవుతుందని ఆయా ప్రాంతాల ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

హోమాలు.. కుంకుమ పూజలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : నగరంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం వేదపండితుల ఆధ్వర్యంలో సూర్యభగవానుడికి పంచామృత అభిషేకాలు, అర్చన, గణపతి హోమం, హారతి తదితర పూజా క్రతువులు నిర్వహించారు. గీతా మందిరంలో నిర్వహిస్తున్న కోటి కుంకుమార్చనలో భాగంగా లలితామ్మవారికి వేదపండితుల ఆధ్వర్యంలో సువాసినులు సామూహిక కుంకుమ పూజలు చేశారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి అభినందనీయం

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే : విద్యుత్తు పరంగా ప్రజలకు ఎటువంటి సమస్యలు రానీయకుండా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మన్నెం భాస్కరరావు చేసిన కృషి అభినందనీయమని యోగసభ ప్రతినిధులు అన్నారు.

ఈఈ భాస్కరరావును సత్కరిస్తున్న యోగసభ ప్రతినిధులు

మచిలీపట్నం నుంచి భాస్కరరావు బాపట్లకు బదిలీ అయిన నేపథ్యంలో ఆదివారం ఆయన్ను ఉదయపు నడక మిత్రమండలి భవనంలో యోగసభ ఆధ్వర్యంలో సత్కరించారు. యోగా గురువు గురునాథబాబు, సమాచారశాఖ డీడీ వెంకటేశ్వర ప్రసాద్, చింతయ్య, ముదిగొండ శాస్త్రి, పశుసంవర్ధకశాఖ అధికారి జేపీ రమణ, యోగా సభ్యులు ఈఈకి అభినందనలు తెలిపారు. ❖ యోగసభ ఆధ్వర్యంలో ఉదయపు నడక మిత్రమండలి భవనంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. దాదాపు 70 మందికి డా. జీజీఎల్ శ్రావ్య రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు ఇచ్చారు.

సైకిల్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభిస్తున్న సీఐ

సైక్లింగ్‌తో ఆరోగ్యం మెరుగు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : విద్యార్థులు ప్రతి రోజూ సైక్లింగ్ చేయాలని ఆర్‌పేట సీఐ ఏసుబాబు అన్నారు. నగరంలోని సన్‌స్టార్ పాఠశాలలో సైక్లింగ్ క్లబ్ ఏర్పాటు చేయడంతోపాటు ఆదివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు సైకిల్ ర్యాలీ నిర్వహించి దాని ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన సీఐ మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యం పెంపొందడంతోపాటు పర్యావరణ పరిరక్షణ చేసిన వారవుతారన్నారు. డైరెక్టర్లు పి.శ్రీరామ్, అయ్యప్పస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

3 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : దసరా సందర్భంగా నగరంలో ప్రసిద్ధి చెందిన కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ పాలక వర్గ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబరు 3 నుంచి 12వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. రోజుకో అలంకారంలో అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మామిడి మురళీకృష్ణ, కార్యదర్శి మోటమర్రి బాబా ప్రసాదు, ఉపాధ్యక్షుడు సామా వెంకట లక్ష్మీకాంతారావు, సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవరావు తదితరులు పాల్గొన్నారు. మహిషాసురమర్దని సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు తమ్మన రాధాకృష్ణమూర్తి, యండూరి సురేష్, చేబ్రోలు గాయత్రి, అర్చకులు చేబ్రోలు బాబి, కందుకూరి చిట్టిబాబు, సాయిచరణ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలయపాలకవర్గ ప్రతినిధులు

దివిసీమ పునర్నిర్మాణంలో కృష్ణారావు కృషి చిరస్మరణీయం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఉప్పెన అనంతరం దివిసీమ పునర్నిర్మాణంలో మాజీ మంత్రి దివంగత మండలి వెంకట కృష్ణారావు కృషి ఎనలేనిదని ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అంబటి శంకరనారాయణ అన్నారు. వెంకట కృష్ణారావు వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక గాంధీక్షేత్రంలో ప్రకృతి వైపరీత్యాలు, పర్యావరణ పరిరక్షణ, రచయితల పాత్ర అనే అంశంపై కృష్ణా జిల్లా రచయితల సంఘం ఆదివారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వంగల నారాయణరావు, ప్రముఖ రచయిత ఎంఎస్ కేశవరావు (నగ్న ముని) తదితరులు ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన పలువురు కవులు, రచయితలు, పర్యావరణ సదస్సులో ప్రముఖ రచయితలు అక్కినేని భవానీప్రసాద్, ఎస్పీ భారతి, డాక్టర్ జీవీ పూర్ణచంద్ మాట్లాడారు. కావ్యాల్లో దివిసీమ ఉప్పెన అంశంపై డాక్టర్ గుడిసేవ విష్ణుప్రసాద్, కొల్లేరు ముంపు, కవుల ప్రతిస్పందన అంశంపై చింతపల్లి వెంకట నారాయణ, జలవిజ్ఞానం, రచయితల పాత్ర అనే అంశంపై అంగత వరప్రసాదరావు, జలవనరుల వినియోగం, రచితల ప్రతిస్పందన అంశంపై సరికొండ నరసింహరాజు ప్రసంగించారు. ఆదుర్తి సుహాసిని, మాదిరాజు శివలక్ష్మి పర్యవేక్షించారు. సాహిత్య సదస్సులో ప్రాచీన సాహిత్యంలో ప్రకృతి పరరక్షణ అంశంపై ప్రముఖ కవి విహారి ప్రసంగించారు. గబ్బిట దుర్గాప్రసాద్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అతిథులు రచయితలను సత్కరించారు. తొలుత తెలుగు తల్లి, మండలి వెంకటకృష్ణారావు విగ్రహాలకు నివాళులర్పించారు.

అధిక బరువుతో అనేక సమస్యలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : అధిక బరువుతో అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని న్యూట్రిషన్ వరల్డ్ నిర్వాహకుడు జయబ్రహ్మాజీ అన్నారు. నగరంలోని గాంధీనగర్ వాకర్స్ భవనంలో ఆదివారం సాయంత్రం ఉదయపు నడక మిత్రమండలి, మిత్రమండలి మహిళా విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక బరువు, పోషకాహార లోపంతో కలిగే నష్టాలపై ఆయన ప్రసంగించారు. వ్యాయామం, యోగా, ధ్యానం లాంటివి చేయాలన్నారు. మిత్రమండలి అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి జల్లు మురళీనాథ్, ఉపాధ్యక్షులు పరిశే వెంకట్రామయ్య, గోళ్ల ప్రసాదు, కోశాధికారి వేదా లక్ష్మీనరసింహం, మహిళా అధ్యక్షురాలు బండి వింధ్యారేఖతో పాటు ప్రతినిధులు ఆరెపు వెంకటేశ్వరరావు, పినిశెట్టి మధుసూధనరావు, పెసల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బ్రహ్మాజీ, వేదికపై మిత్రమండలి ప్రతినిధులు

రక్షిత నీరు కరవు

పెదతుమ్మిడి(బంటుమిల్లి), న్యూస్‌టుడే

రంగు మారి సరఫరా అవుతున్న తాగు నీరు

వినియోగంలో లేని పిల్టర్ బెడ్డు

మండలంలోని పెదతుమ్మిడి రక్షిత మంచినీటి పథకం నుంచి సరఫరా అవుతున్న తాగు నీరు రోజుకో విధంగా రంగు మారి వస్తోందని ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. వాసన వస్తోందని, వినియోగ అవసరాలకు తప్పితే తాగడానికి వీలు లేని విధంగా అపరిశుభ్రంగా ఉంటోందని పేర్కొంటున్నారు. రక్షిత తాగునీటి పథకం పరిధిలోని ఫిల్టర్ బెడ్లు, పలు ప్లాంట్లు మూలకు చేరడంతో చెరువు నీరే నేరుగా విడుదల చేస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అప్పుడప్పుడు బ్లీచింగ్ కలుపు తారని, కొనిసార్లు అలాగే వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రైవేటు వాటర్ ప్లాంట్లలో డబ్బా నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఈ పథకం నుంచి ప్రధాన గ్రామం పెదతుమ్మిడితో పాటు దాని పరిధిలోని బండ్లగూడెం, అర్జావానిగూడెం, పెనుమాలగూడెం, సుంకరపాలెం, బీసీ కాలనీ, కుర్మాబజారు, తదితర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుంది. అధికారులు స్పందించి పథకం పరిధిలోని అన్ని ఉపకరణాలు, ఫిల్టర్ బెడ్లు, ఆర్‌వో ప్లాంట్లు వినియోగంలోకి తీసుకొచ్చి పూర్తి స్థాయిలో స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

మార్కెట్లలో పారిశుద్ధ్య చర్యలు

పెడన, న్యూస్‌టుడే : స్వచ్ఛత నినాదం ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలని మున్సిపల్ కమిషనర్ మన్నం గోపాలరావు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక రైతు బజార్, మత్స్య మార్కెట్లలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. రైతు బజారు నుంచి వచ్చే తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ అనిల్‌కుమార్, కౌన్సిలర్ కటకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య మార్కెట్‌లో అధికారులు, కార్మికుల ప్రదర్శన

విక్రయానికి సిద్ధంగా ఉన్న ప్రతిమలు

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : దసరా ఉత్సవాలు సమీపిచడంతో వివిధ ప్రాంతాల్లోని ఆలయాల్లో నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలోని వలందపాలెంలో కళాకారులు అమ్మవారి విగ్రహాలను తీర్చిదిద్దుతున్నారు. మచిలీపట్నంతోపాటు పెడన, గూడూరు, బంటుమిల్లి తదితర ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడికి వచ్చి విగ్రహాలు కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు. కళాకారులు తీర్చిదిద్దిన విగ్రహాలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

గుండుపాలెంలో ముంపు ప్రాంతంలో పోసిన నారుమడి



వాడపాలెంలో నాట్లు వేస్తున్న కూలీలు

ముంపు పొలాల్లో మళ్లీ సాగు చర్యలు

మచిలీపట్నంరూరల్, న్యూస్‌టుడే : కొద్ది వారాల కిందట కురిసిన భారీవర్షాలు పంటల సాగును అస్తవ్యస్తంగా మార్చాయి. పలు గ్రామాల్లో వరిపైరు ముంపునకు గురై కుళ్లిపోయింది. దీంతో రైతన్న మళ్లీ సాగుకు సిద్ధమయ్యాడు. రుద్రవరం, గుండుపాలెం, ఎస్.ఎన్.గొల్లపాలెం, సీతారామపురం, వెంకటాపురం, చిన్నాపురం, సింహాచలం, తుమ్మలపాలెం, వాడపాలెం, అరిశేపల్లి, కాలేఖాన్‌పేట ప్రాంతాల్లో రైతులు నారమడులు వేశారు. ప్రస్తుతం నాట్లు వేస్తే ఫిబ్రవరి నాటికి పంట చేతికి వస్తుందని భావిస్తున్నారు. వాడపాలెం, భవానీపురం, కమ్మవారిచెరువు తదితర గ్రామాల్లో ఇప్పటి వరకు సాగు ఆరంభించలేదు. 9వ నంబరు కాలువ చివరిభూములు కావటంతో సాగునీరు అరకొరగా వస్తోంది.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేడు

పెడన, న్యూస్‌టుడే : పెడన పురపాలక కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మన్నం గోపాలరావు తెలిపారు. ఛైర్‌పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో 9 అంశాలు చర్చకు రానున్నాయని పేర్కొన్నారు. వివిధ విభాగాల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని సూచించారు.

❖ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక సోమవారం ఉదయం 10గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తారు. ఈ నెల 16 నుంచి 29వ తేదీ వరకు సామాజిక ఆడిట్ బృందాలు మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరిగిన పనులపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారని దీనిపై మండల స్థాయి ప్రజావేదికలో చర్చ జరుగుతుందన్నారు.

ప్రసాద్‌కు గుర్రం జాషువా స్మారక సాహిత్య పురస్కారం

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రుకు చెందిన రచయిత, సాహితీవేత్త పి.ఎం.ఎస్.ప్రసాద్‌కు కవికోకిల గుర్రం జాషువా జయంతి పురస్కరించుకొని గుర్రం జాషువా స్మారక సాహిత్య సేవా అవార్డు ప్రదానం చేశారు. ఆదివారం విజయవాడ రాగూర్ గ్రంథాలయంలో అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ నిర్వహించిన జాషువా జయంతిలో 'కాకుల యుగంలో కవికోకిల రాగాలు' అనే వ్యాసం రాసిన ప్రసాద్‌కు అంతర్జాతీయ సేవా సంస్థ ఛైర్మన్ యోహాన్ చేతులమీదుగా అవార్డు అందజేశారు. ప్రసాద్‌ను పామర్రు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం.వెంకయ్య, మానవతా సంస్థ అధ్యక్షుడు పామర్తి వెంకటనారాయణ, కళాపరిషత్ అధ్యక్షుడు ఎన్.త్రివిక్రమరావు, మానవతా జిల్లా కార్యదర్శి సీతాల ప్రసాద్, మహిళా మండలి అర్గనైజర్ విశాలాక్షి తదితరులు అభినందించారు.



మాట్లాడుతున్న బ్రహ్మాజీ, వేదికపై మిత్రమండలి ప్రతినిధులు

మత్స్య మార్కెట్‌లో అధికారులు, కార్మికుల ప్రదర్శన

విక్రయానికి సిద్ధంగా ఉన్న ప్రతిమలు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

? నగరంలోని సుకర్లాబాద మసీదు సమీపంలో రహదారి పక్కన వేసిన చెత్త తొలగించలేదు. సమస్య పరిష్కరించాలి. - **స్థానికులు**

✔ సిబ్బందిని పంపి వెంటనే చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

– మహేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మచిలీపట్నం నగరపాలకసంస్థ - **మచిలీపట్నంకార్పొరేషన్, న్యూస్‌టుడే**

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

పుట్టపర్తి యాత్రకు విద్యార్థుల ఎంపిక

పెనమలూరు, న్యూస్‌టుడే : పుట్టపర్తి ప్రశాంత నిలయంలో వచ్చే నెల 14, 15, 16 తేదీల్లో పర్తి యాత్ర సందర్భంగా పెనమలూరు శ్రీసత్యసాయి సేవా సమితి కార్యాలయంలో ఆదివారం విద్యార్థులకు వేదం, భజన శిక్షణ తరగతులు నిర్వహించారు. పెనమలూరు, పోరంకి ప్రాంతాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎంపికలు నిర్వహించారు. ఎంపికైన వారికి వేదం, నామ సంకీర్తనల్లో శిక్షణ ఇస్తున్నట్లు సేవాసమితి కృష్ణా జిల్లా అధ్యక్షుడు కొమరగిరి చంద్రశేఖర్ తెలిపారు. శిక్షణ పొందిన వారు ప్రశాంతి నిలయంలో ప్రదర్శన ఇవ్వనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు డి.మోహనరావు, లక్ష్మీప్రహాస, మురళీకృష్ణ, సాయిజ్యోతి, మోహనరావు, భజనమండలి, వివిధ సమితి కన్వీనర్లు పాల్గొన్నారు.

ముగిసిన యువజనోత్సవాలు

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో అధికారులు, ప్రిన్సిపల్ కడియాల రవి

గంగూరు(పెనమలూరు), న్యూస్‌టుడే : గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న కృష్ణా జిల్లా యువజనోత్సవాలు శనివారంతో ముగిశాయి. విజేతలకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి విక్టర్‌బాబు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ కడియాల రవి, యువజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు, అధ్యాపకులు, అధికారులున్నారు.

గోవు ఘోష వినుగోవిందా

గోపూజలో దుర్గాప్రసాద్, తదితరులు

గన్నవరంలో..

పోరంకి, గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: భాజపా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పోరంకి యార్లగడ్డ నాని గోశాలలో గోవు ఘోష వినుగోవిందా కార్యక్రమం నిర్వహించారు. కిసాన్ మోర్చా కృష్ణా జిల్లా అధ్యక్షుడు గోపిశెట్టి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ లడ్డూ కల్తీ విషయం వెలుగుచూడటంతో యావత్ హిందూ సమాజం తీవ్రమైన మనోవేదనకు గురైందన్నారు. నాయకులు బ్రహ్మేశ్వరరావు, హరికృష్ణ, యానమంద కృష్ణప్రసాద్, పెద్దిరాజు, పసుపులేటి అనిల్, మావులూరి ప్రక్యాత్, పాండు, నిఖిల్ పాల్గొన్నారు. గన్నవరం పట్టణంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి గోపంచకంతో శుద్ధి చేశారు. గోపూజ సంఘ కార్యవర్గ సభ్యులు నాదెండ్ల మోహన్, భాజపా కన్వీనర్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామవరప్పాడు, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలపడంపై విజయవాడ రూరల్ మండల కూటమి నేతలు ఆదివారం ఎనికేపాడులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుద్ధి చేశారు. రూరల్ మండల తెదేపా అధ్యక్షుడు పొదిలి దుర్గారావు, కోనేరు నాగేంద్ర కుమార్, నాయకులు గూడవల్లి నర్సయ్య, కొల్లా ఆనంద్ తదితరులున్నారు.

రూ.కోట్లలో రాబడి.. వసతులేవీ మరి?

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇదీ దుస్థితి

శిథిల భవనాల్లో కార్యకలాపాలు

గణాంకాలను చూస్తే రూ.కోట్లలో ఆదాయం కన్పిస్తోంది. నిరంతరం క్రయ విక్రయదారులతో కిక్కిరిసిపోయి ఉంటాయి. కానీ అక్కడ కనీసం కూర్చునేందుకే సరిపడ కుర్చీలు ఉండవు. వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సౌకర్యం అయితే లేనేలేదు. బెంజి కారులో వచ్చి రూ.కోటి పెట్టి భూమి కొనుగోలు చేసి రూ.లక్షల్లో ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ చెల్లించే వ్యక్తి సైతం చెట్టు కిందో, విరిగిన కుర్చీలోనో కూర్చోవాల్సిందే. అంతేందుకు సాక్షాత్తూ సబ్ రిజిస్ట్రార్లే బిక్కుబిక్కుమంటూ శిథిలమై, పెచ్చులూడి పడుతున్న పైకప్పు కింద కూర్చుని విధులు నిర్వర్తించాల్సిందే. గన్నవరం నియోజకవర్గంలో ఉన్న రెండు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల దుస్థితి కొన్ని దశాబ్దాలుగా ఇలాగే కొనసాగుతోంది.

అవసాన దశకు చేరిన గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం

కాలం వెళ్లదీస్తున్నారు..

ఉమ్మడి కృష్ణాజిల్లాలో అత్యధిక రాబడి వచ్చే మొదటి ఆయిదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గన్నవరం ఒకటి. గత ఆర్థిక సంవత్సరంలో రూ.62 కోట్లు స్టాంప్ డ్యూటీ రూపేణా వచ్చింది. పేరుకే సొంత భవనం అయినప్పటికీ 20 ఏళ్ల కిందటే దాదాపుగా శిథిలమైపోయింది. పైకప్పు పెచ్చులూడి కిందపడుతోంది. దీంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా సీలింగ్ వేసి, కాలం వెళ్లదీస్తున్నారు. పైగా సిబ్బంది, దస్త్రాలకు సరిపడా గదుల్లేకపోవడంతో ఇరుగ్గా మారింది.

అరకొర వసతులతోనే...

దశాబ్దాల కిందటే ఏర్పాటైన కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతోంది. అది కూడా అరకొర వసతులతోనే కావడం గమనార్హం. అవసాన దశకు చేరిన భవనంలో కనీసం సిబ్బంది విధులు నిర్వహించుకునేందుకు సైతం చోటు లేని పరిస్థితి. ప్రహరీ ఇప్పటికే కూలిపోగా, భవనం పైకప్పు పలుచోట్ల దెబ్బతింది. సబ్ రిజిస్ట్రార్ గదిలోనే పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. ఫ్లోరింగ్ సైతం కుంగిపోయింది. సిబ్బంది విధుల్లో ఉండగానే అప్పుడప్పుడు పెచ్చులూడి పడటం గతంలో ఆందోళనకు గురి చేసింది.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం	మండలాలు	గ్రామాలు	సగటు ఆదాయం
గన్నవరం	5	53	రూ.60-70 కోట్లు
కానుమోలు	3	29	రూ.15-20 కోట్లు

కానుమోలులో కూర్చీలు లేక నిలబడిన ప్రజలు

నిధులు మంజూరుతో సరి

కానుమోలులో శాశ్వత భవనం నిర్మించేందుకు దాత స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. రెండు దశాబ్దాల కిందటే నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు. కానీ ఈ ప్రక్రియ అక్కడితోనే ఆగిపోయింది. 2014లో రూ.64 లక్షలు మంజూరైనట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పట్లో ఉన్నతాధికారులు సైతం స్థల పరిశీలన చేసి పనుల బాధ్యతను ఆర్‌అండ్‌బీకి అప్పగించారు. కానీ రాష్ట్ర విభజనకు ముందు కేటాయించిన నిధులు కావడంతో వాటిని నిలిపేశారు. గన్నవరంలో కూడా నెలకొంది. ఇటీవల కూటమి ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పోడియంలు తొలగించి, క్రయ విక్రయదారులకు తాగునీరు, ఇతర వసతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ, మిగతా సమస్యలు అలాగే ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత భవనాలు నిర్మించేలా కార్యాచరణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఆహార వృథా అరికట్టాలి

ఆహార వృథాపై అవగాహన గోడప్రతి ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి వడ్డే, పక్కన ఇస్మాయిల్

ఉయ్యూరు, న్యూస్‌టుడే : రైతు గుప్పెడు ధాన్యాన్ని పండించేందుకు పడుతున్న అష్టకష్టాలను ప్రజలు గుర్తించని కారణంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా ఆహార వృథాపై నియంత్రణ లేకుండా పోయిందని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. ఉయ్యూరులో ఆదివారం లయన్స్ జోన్-1 ఛైర్‌పర్సన్ ఎం.డి.ఇస్మాయిల్ ఆధ్వర్యంలో 'ఆహార వృథా'పై అవగాహన గోడప్రతిని వడ్డే లయన్స్ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఆహార వృథాపై ప్రభుత్వం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఉయ్యూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎన్.వేణు, ప్రతినిధులు రాంబాబు, హసన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూలేలా ఉన్నా పట్టించుకోరా?

శిథిలమైన రైలింగ్. వంతెనపై మద్యం సీసాలు, తాగునీటి ప్యాకెట్లు

గోసాల(పెనమలూరు), న్యూస్‌టుడే: తొలగించరు.. మరమ్మతులైనా చేయించరు. ఇది గోసాల పాత వంతెన కథ. పదేళ్లుగా ఈ వంతెన పూర్తిగా శిథిలమై పోతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. వంతెన రెయిలింగ్స్ విరిగి బందరు కాల్వలో పడుతుండగా అప్రోచ్ రహదారిపై లోయగా పెద్ద గుంత ఏర్పడింది. శ్లాబు పెచ్చులుగా ఊడి పోయి చూపరులకు ఆందోళన కలిగిస్తోంది. వంతెన పై ప్రయాణించే అవకాశాలు లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. పగలు, రాత్రి తేడా లేకుండా మందుబాబులు ఈ వంతెన పైనే ఉంటున్నారు. సమీపంలోని కొత్త వంతెనపై ప్రయాణించే వారు బెంబేలెత్తిపోతున్నారు. వంతెన పైకి చేరుకొనే రెండు అప్రోచ్ రహదారులు అధ్వానంగా ఉండటంతో ప్రమాదకరంగా మారాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉత్సాహంగా ఆత్మీయ సమ్మేళనం

సీమంతాల వేడుకలో గర్భిణులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: 'మమతల పందిరి' ఫేస్‌బుక్ స్నేహితుల బృందం సభ్యులు వరుసగా మూడో ఏడాది ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం వేలేరులోని ఓ కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో పదుల సంఖ్యలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు ఓణీల వేడుక నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి ఈ సమ్మేళనంలో ఆట, పాట, విందు, వినోదాలతో ఉత్సాహంగా గడిపారు. మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నిర్వాహకుడు లంక రమేష్ నేతృత్వంలో పలువురు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సంక్షేమం, అభివృద్ధి దిశగా కూటమి పాలన

తెదేపాలో చేరిన వైకాపా నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పోరంకి, న్యూస్‌టుడే : సంక్షేమం, అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వ పాలన నడుస్తోందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. వైకాపా బీసీ సెల్ జిల్లా నాయకుడు బంగారు నాగేంద్ర బాబు గంగూరుకు చెందిన తన అనుచరులు 150 మందితో ఆదివారం తెదేపాలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పారు. అంతకు ముందు గంగూరు నుంచి పోరంకి పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్సార్ తాడిగడప మున్సిపాలిటీ తెదేపా అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు, తుమ్మల చంద్రశేఖర్ (బుడ్డి), తుమ్మల హరికృష్ణ, సంగెపు రంగారావు, పీత గోపీచంద్, కోయ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

యనమలకుదురు(పెనమలూరు) : తాగునీరు లేదు.. డ్రైయిన్లు లేవు.. రహదార్లులేవు.. ఐదారేళ్లగా మా సమస్యలు ఎంతమందికి చెప్పుకొన్నా పరిష్కారం కావడం లేదు.. మీరైనా పట్టించుకోవాలంటూ యనమలకుదురు వినాయకనగర్, పోలీస్ కాలనీల నివాసితులు ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు విన్నవించారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రసాద్ ఆయా ప్రాంతాల్లో పర్యటించగా స్థానికులు తమ సమస్యలు చెప్పారు. సమస్యల పరిష్కరించడానికి ప్రణాళికను సిద్ధం చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అనుమోలు ప్రభాకరరావు, శొంఠి శివరాంప్రసాద్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రగతి బాట పట్టించండి

కొనకళ్ల నారాయణకు పుష్పగుచ్ఛం ఇస్తున్న సత్యనారాయణ, నరేష్ తదితరులు

కంకిపాడు గ్రామీణం, ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఆర్టీసీని ప్రగతి బాట పట్టించేందుకు సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన కొనకళ్ల నారాయణ కృషి చేయాలని తెదేపా రాష్ట్ర నాయకుడు వెలగపూడి శంకర్‌బాబు, జిల్లా నాయకుడు మద్దాలి సాయిబాబు, సుబ్బారావు, మాజీ ఎంపీపీ దేవినేని రాజా, జడ్పీటీసీ మాజీ సభ్యుడు గొంది శివరామకృష్ణప్రసాద్, చిన్నిలు ఆకాంక్షించారు. వారు కొనకళ్లను ఆదివారం కలిసి అభినందనలు తెలిపారు. ముదునూరు, వీరవల్లి పీఏసీఎస్‌ల మాజీ ఛైర్‌పర్సన్లు పాలడుగు సత్యనారాయణ, జొన్నలగడ్డ నరేష్ ఆదివారం మచిలీపట్నంలోని కొనకళ్ల నివాసానికి వెళ్లి అభినందించారు.

తాగునీటి పైపులైన్లు మార్చండి

కానూరు, న్యూస్‌టుడే : వైఎస్ఆర్ తాడిగడప పురపాలక సంఘం కానూరు సచివాలయం- 3 పరిధిలోని పాము వెంకయ్యవీధిలో తాగునీటి సరఫరా పైపులైన్లు డ్రైయిన్‌లో ఉన్నాయి. వీధి పొడవున తాగునీటి పైపులైన్ తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుకుంది. వారం రోజులకో చోట తాగునీరు లీకవుతోంది. పైపులు బీటలు వారి పగిలిపోయాయి. దీంతో తాగునీరు డ్రైయిన్‌లో కలుస్తోంది. అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేస్తుండటంతో పైప్‌లైన్ మొత్తం అతుకుల బొంతలా మారింది. కొన్ని చోట్ల రబ్బరు, కవర్లు చుట్టి ఉన్నాయి. నెలల తరబడి కలుషిత నీటితో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. డ్రైయిన్లలో ఉన్న పైపులను మార్చాల్సి ఉంది. అధికారులు పరిస్థితి తీవ్రతను గుర్తించి పైప్‌లైను మొత్తం తొలగించి కొత్త వాటిని వేయాలని స్థానికులు కోరుతున్నారు.

పాము వెంకయ్యవీధిలో డ్రైయిన్‌లో పైపులైన్

పాము వెంకయ్యవీధిలో..

అనుమానాస్పద మృతి

గన్నవరం గ్రామీణం: వ్యక్తిగత కారణాలతో మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి.. చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన ఉంగుటూరు మండలం లంకపల్లిలో చోటుచేసుకుంది. స్థానికంగా నివాసముంటున్న నాగదేశి జయరాజ్(50) గతకొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 12వ తేదీ కుటుంబ కలహాలు, ఇతర కారణాలతో మందు సేవించగా.. గమనించిన కుటుంబ సభ్యులు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడంపై ఉంగుటూరు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

మద్యం మత్తులో దాడి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: మద్యాన్ని కలిసి సేవించిన స్నేహితుడిపైనే మత్తులో ఓ యువకుడు దాడికి పాల్పడిన సంఘటన గన్నవరం మండలం కేసరపల్లిలో చోటుచేసుకుంది. గ్రామంలో జరుగుతున్న ఓ పెద్దకర్మ కార్యక్రమ విందుకు కంకిపాడు మండలం ఉప్పులూరుకు చెందిన శ్యామల వెంకటేశ్వరరావును అతడి స్నేహితుడు నరసింహారావు పిలిచాడు. భోజనానికి కేసరపల్లి చేరుకున్న వెంకటేశ్వరరావు, నరసింహారావులను మరో స్నేహితుడైన సృజన్‌కుమార్‌తో కలిసి మద్యం తాగుదాం అని పిలిచాడు. దీంతో ముగ్గురు కలిసి మద్యం తాగిన తర్వాత తన డబ్బులతో మద్యం సేవించి ఎలా వెళ్తారు అంటూ సృజన్‌కుమార్.. వెంకటేశ్వరరావుతో వివాదానికి దిగాడు. వెంకటేశ్వరరావు బైక్ తాళాలు తీసుకొనేందుకు సృజన్‌కుమార్ యత్నించగా అతడు ప్రతిఘటించాడు. వెంటనే మత్తులో ఉన్న సృజన్‌కుమార్.. జేబులో ఉన్న స్క్రూ డ్రైవర్‌తో వెంకటేశ్వరరావును పొడిచాడు. ఘటనలో గాయాలపాలైన వెంకటేశ్వరరావును విజయవాడ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వణుకూరులో చోరీ

వణుకూరు(పెనమలూరు) : వణుకూరులో శనివారం చోరీ జరిగింది. ఈ ఘటనలో రూ. 7 లక్షల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. ద్వారపూడి శివసత్యనారాయణ వణుకూరు నివాసి. ఆయన ఓ సూపర్ మార్కెట్లో మేనేజరుగా పనిచేస్తుంటారు. శనివారం ఆయన ఇంటికి తాళాలు వేసి కుటుంబసభ్యులతో కలిసి బయటకు వెళ్లాడు. రాత్రి ఇంటికి వచ్చే సరికి తాళాలు పగులకొట్టి ఉన్నాయి. చోరీ జరిగిన ఆనవాళ్లతో పాటు బీరువా తాళాలు పగులకొట్టినట్లు గుర్తించారు. వజ్రాలు పొదిగిన ఐదు ఉంగరాలు, 100 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించలేదు. బాధితుడు ఆదివారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. సీఐ వెంకటరమణ ఆదివారం చోరీ జరిగిన ఇంటిని, పరిసరాలను పరిశీలించారు.

యనమలకుదురులో జూదరుల అరెస్టు

యనమలకుదురు(పెనమలూరు), న్యూస్‌టుడే : యనమలకుదురు మార్కెండేయనగర్‌లో ఐదుగురు జూదరులను పెనమలూరు పోలీసులు అరెస్టు చేశారు. వారంతా ఓ ఇంట్లో జూదమాడుతున్నట్లు సమాచారం అందడంతో ఆదివారం పోలీసులు దాడి చేశారు. జూదరుల నుంచి రూ.5100లు స్వాధీనం చేసుకున్నారు.

క్యాన్సర్ అవగాహనపై చిత్ర ప్రదర్శన పోటీలు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: క్యాన్సర్ చికిత్సలో వచ్చిన పురోగతితో క్యాన్సర్‌తో బాధపడుతున్న పిల్లలు జీవించే అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిల్ పీడియాట్రిక్ హేమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ వీణ అక్కినేని అన్నారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్, డెకాథ్లాన్ సంయుక్తంగా ఆదివారం ఎనికేపాడు డెకాథ్లాన్‌లో చిన్నపిల్లలకు పెయింటింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ ప్రసాద్, యూనిట్ హెడ్ గుణశేఖర్ చౌదరి తదితరులున్నారు.

విజేతలతో వైద్యులు వీణ అక్కినేని తదితరులు

ధర్మ పరిరక్షణ పాదయాత్ర నేడు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో భాగంగా సనాతన ధర్మ పరిరక్షణ పాదయాత్ర చేస్తున్నట్లు జనసేన మీడియా సమన్వయ కర్త గరికపాటి శివశంకర్ తెలిపారు. సోమవారం ఉదయం హనుమాన్‌జంక్షన్ నుంచి ఈ యాత్ర ప్రారంభమై విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం వరకు జరుగుతుందన్నారు.

లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధి 'యర్రపోతు' మృతికి సంతాపం

గంగాధరరావు (పాతచిత్రం)

కంకిపాడు: కంకిపాడు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, జిల్లా కమిటీ ప్రతినిధి యర్రపోతు గంగాధరరరావు (70) ఆదివారం అనారోగ్యంతో మరణించారు. 25 ఏళ్లుగా ఆయన సామాజిక సేవల్లో పాల్గొంటున్నారు. సినీ నటి అన్నపూర్ణకు దగ్గర బంధువు. ఆయన మృతికి లయన్స్ క్లబ్, వివిధ రాజకీయ పార్టీలు, సేవా సంస్థల ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

జీనవశైలి, ఒత్తిడి కారణంగా గుండె సమస్యలు

కానూరు, న్యూస్‌టుడే : ప్రస్తుత తరుణంలో టీనేజర్లలో జీవనశైలి, ఒత్తిడి గుండె సంబంధిత సమస్యలు, వ్యాధులు వస్తున్నాయని క్యాపిటల్ హాస్పటల్స్ హృద్రోగ నిపుణుడు వల్లభనేని శ్రీరామ్‌భూపాల్ అన్నారు. ఆదివారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా సిద్ధార్థ వాకర్స్ అసోసియేషన్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యార్లగడ్డ రూప్‌కుమార్, వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ బాధ్యులు కొల్లా నరేంద్ర పాల్గొన్నారు.

హనుమాన్ జంక్షన్: ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం హనుమాన్ జంక్షన్ అన్ని సూపర్ స్పెషాలిటీ క్లినిక్‌లో వైద్యులు వీరమాచనేని స్వరాజ్యం, పోలవరపు కల్యాణ్ ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా ప్రాథమిక గుండె ఆరోగ్య పరీక్షలు చేశారు.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

హెచ్ నెం.11-16-36, శింగరాజువారి వీధి, శని ట్రాన్స్‌పోర్ట్ దగ్గర, విజయవాడ, ఆంధ్రప్రదేశ్. మొబైల్ నెం.9959988585

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, 8(6) అనుబంధంతో చదువబడే స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి మరియు ముఖ్యముగా **ఋణగ్రహీత (01):** మెస్సర్స్ శ్రీ విజయ దుర్గా ఫార్మసూటికల్స్, ప్రొప్రిటర్షిప్ సహిస్తున్న పార్ట్‌నర్స్, ఇంటి నెం.9-65/12/బి, ఫస్ట్ ఫ్లోర్, సైకం వారి స్ట్రీట్, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. **పార్ట్‌నర్ కమ్ మార్టిల్ హోల్డర్ (02):** శ్రీమతి మద్ది రాధిక, **భర్త:** మద్ది శ్రీనివాస కోటేశ్వరరావు, ఇంటి నెం.9-65/12/బి, ఫస్ట్ ఫ్లోర్, సైకం వారి స్ట్రీట్, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. **పార్ట్‌నర్ (03):** శ్రీమతి మద్ది లక్ష్మీ మధుమిత, **తండ్రి:** శ్రీ మద్ది శ్రీనివాస కోటేశ్వరరావు, ఇంటి నెం.9-65/12/బి, ఫస్ట్ ఫ్లోర్, సైకం వారి స్ట్రీట్, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. **హామీదారు (04):** శ్రీ మద్ది శ్రీనివాస కోటేశ్వరరావు, **తండ్రి:** మద్ది వెంకట సత్యనారాయణ, ఇంటి నెం.9-65/12/బి, ఫస్ట్ ఫ్లోర్, సైకం వారి స్ట్రీట్, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీత మరియు హామీదారు బకాయి పడిన మొత్తం **రూ.2,56,28,145.83** పైగా (అక్షరాల రెండు కోట్ల యాభై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల నూట నలభై ఐదు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) మరియు జమకూడు వడ్డీ + ఖర్చులు వసూలు నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటార్ ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ కు తనఖా చెయ్యబడి అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ వారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **"అక్కడ ఏమి ఉన్నదో అది, అక్కడ ఏమి ఉన్నదో అలాగే మరియు అక్కడ ఏమి వున్నా అదే"** అనే పద్ధతి మీద తేది.06.11.2024 న ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

వ.నెం	ఋణ స్వభావం	ఖాతా నెం.	బకాయి మొత్తం (రూ.లలో)	తదుపరి వడ్డీ వర్తించు
1)	సెక్యూర్డ్ ఓవర్ డ్రాఫ్ట్	1414298000000151	తేది.31.08.2024 నాటికి రూ.2,21,98,398.00 పైగా	01.09.2024
2)	GECL	1414808000000075	తేది.05.09.2024 నాటికి రూ.10,97,952.07 పైగా	06.09.2024
3)	GECL	1414808000000409	తేది.05.09.2024 నాటికి రూ.23,31,795.76 పైగా	06.09.2024
		మొత్తం బకాయి	రూ.2,56,28,145.83 పైగా	

షెడ్యూల్ ఆస్తి వివరములు

షెడ్యూల్-ఎ: (తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు శ్రీమతి మద్ది రాధిక గారి పేరున ఉన్న ఆస్తి)

**రిజర్వ

గుడివాడ

• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? పెదప్రోలు పంచాయతీ చెరువులో గుర్రపు డెక్క అల్లుకుంది. దోమల వ్యాప్తి కూడా అధికంగా ఉంటోంది. - **గ్రామస్థులు పెదప్రోలు**

✔నాలుగైదు రోజుల్లోగా మందు పిచికారీ చేయిస్తాం. **- రామకోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి కార్యదర్శి, పెదప్రోలు**

?పెదపాలెం నుంచి ఏటిమొగ వెళ్లే ప్రధాన రహదారికి, ఏటిమొగ నుంచి ఎదురుమొండి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపుల ముళ్లపొదలు అల్లుకుని వాహన రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- వాహనదారులు**

✔ఆర్‌అండ్‌బీ అధికారులను సంప్రదించి సమస్య పరిష్కరిస్తాం **- అదిశేషు, వంచాయతీ కార్యదర్శి, ఏటిమొగ**

? నాగాయలంకలో ప్రధాన రహదారులు, దుకాణాల వెంట మేకలు, కుక్కలు, ఆవులు సంచరిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. **- గ్రామస్థులు**

✔రోడ్లపై సంచరించకుండా చర్యలు తీసుకుంటాం. **- జి.పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, నాగాయలంక**

– న్యూస్‌టుడే, నాగాయలంక, మోపిదేవి

ఈకేవైసీ నమోదుకు నేటితో గడువు పూర్తి

మంటాడ(పమిడిముక్కల): రైతులు తాము వేసిన పంటల వివరాలు తెలుపుతూ ఈ పంట నమోదు, ఈకేవైసీ చేయించుకోవడానికి సోమవారంతో గడువు ముగుస్తుందని.. ఇంతవరకు నమోదు చేయించని రైతులు వెంటనే తమ ఆర్బీకేలో సిబ్బందితో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గణేష్‌రెడ్డి తెలిపారు. లేని పక్షంలో భవిష్యత్తులో తమ ధాన్యం అమ్ముకోవడానికి, పంటనష్ట పరిహారం, పంటబీమా, సుఖీభవ, సున్నావడ్డీ వంటి ప్రభుత్వ పథకాలు పొందడానికి అనర్హులవుతారని పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు

అగినపర్రు (పమిడిముక్కల): విద్యుత్తు లైన్ల మరమ్మతుల కోసం సోమవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు అగినపర్రు, బొడ్డువానిగూడెం, మామిళ్లపల్లి, తెల్లాకులపాలెంలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ మండల ఏఈ బి.శ్రీనివాసరావు తెలిపారు.

పొటాష్ కొరత.. రైతుల ఇబ్బందులు

పమిడిముక్కల, న్యూస్‌టుడే: వరి సాగులో ఎరువు సకాలంలో వేయకపోతే ప్రయోజనం ఉండదని.. ప్రస్తుతం పొటాష్ అందక పరిస్థితి చేయిదాటిపోతోందని గోపువానిపాలెం పరిసర గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పైరుకు ప్రస్తుత దశలో పొటాష్ ఎరువు ఆవశ్యకత ఉండగా సరకు లభించక దిక్కుతోచని స్థితిలో ఉన్నామంటున్నారు. ఇటీవల తమ గ్రామానికి వచ్చిన వ్యవసాయ సహాయ సంచాలకుడు రైతుల కోర్కె మేరకు ఇండెంట్ పెట్టినా ఇంతవరకు రాలేదని, అలాగే పమిడిముక్కల మరికొన్ని గ్రామాల్లో కూడా పొటాష్ కొరత ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ అధికారులు మండలానికి సరిపడ పొటాష్ వెంటనే గ్రామాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై స్థానిక మండల వ్యవసాయాధికారి ఎస్.గణేష్‌రెడ్డి వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా సోమవారం మధ్యాహ్నానికి అన్ని సొసైటీల గోదాములకు సరకు చేరుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

లక్ష్మీపురంలో గంధం మహోత్సవం

పెదపారుపూడి న్యూస్‌టుడే: వెంట్రప్రగడ గ్రామశివారు లక్ష్మీపురం దర్గా వద్ద హజరత్ కరీముల్లా బాబా ఉరుసు గంధం మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముస్లింలు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు. కరీముల్లా, అన్వర్ బాషా, ముస్లిం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

వైభవంగా సూర్యదేవుడి కల్యాణం

అవనిగడ్డగ్రామీణం: వేకనూరులోని సూర్యదేవాలయంలో ఆదివారం సూర్యదేవుడి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. వైఖానస ఆగమ పండితులు దీవి నరసింహమూర్తి బ్రహ్మత్వంలో రుత్విక్‌లు రామచంద్రరావు, బాలకృష్ణమాచార్యులు వేద మంత్రాలతో కల్యాణ తంతును జరిపారు. రేపల్లెకు చెందిన సత్య శ్యాంబాబు-నాగలక్ష్మి దంపతులు కల్యాణం జరిపించారు.

మార్కెట్ యార్డులకు గ్రహణం వీడేనా?

న్యూస్‌టుడే, పామర్రు గ్రామీణం, గుడివాడ గ్రామీణం

పూర్వ వైభవం దిశగా చర్యలు చేపట్టాలంటూ విన్నపాలు

పామర్రులో 1994 జూన్ 27న ఏర్పాటైన మార్కెట్ యార్డులో 2019 డిసెంబరులో పెదపారుపూడి మండలం కలవడంతో ప్రస్తుతం రెండు మండలాలకు సేవలు అందిస్తోంది. ఇంత వరకు తొమ్మిది పాలకవర్గాలు పని చేయగా, ఈ ఏడాది జూన్ 28తో పాలకవర్గం గడువు ముగిసింది. 10.33 ఎకరాల విస్తీర్ణంలో గల ఏఎంసీకి 12 గోదాములు ఉన్నాయి. వాటిలో ఒకటి పాడైంది. ప్రస్తుతం తొమ్మిది వినియోగంలో ఉన్నాయి. మిగిలిన రెండు అద్దెలకు కేటాయించాల్సి ఉంది. గోదాముల లీజు, చెక్‌పోస్టుల తదితరాల ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.536.59 లక్షల ఆదాయం రాగా, 2024-25 సంవత్సరానికి రూ.725 లక్షలుగా లక్ష్య నిర్ధారణ చేశారు.

పామర్రు మార్కెట్‌యార్డు

నిర్వీర్యమైన సేవలు

గత అయిదేళ్ల వైకాపా పాలనలో మార్కెట్ యార్డు ద్వారా రైతులకు అందే సేవలు కొన్ని నిలుపుదల చేసింది. గతంలో పంట పొలాలకు వెళ్లే లింకు రోడ్లను నిర్మించేవారు. వ్యవసాయ అనుబంధంగా ఉండే పశువులు, పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించి మందులు అందించే వారు. వాటన్నింటినీ నిలిపివేశారు. రైతులు తమ పంట ఉత్పత్తులను గోదాముల్లో భద్రపర్చుకొని వాటి విలువలో 70 శాతం సొమ్మును ఏఎంసీల ద్వారా రుణాలు తీసుకునే వారు. ప్రస్తుతం ఏఎంసీలపై రైతుల్లో ఆసక్తి సన్నగిల్లడంతో రుణాలు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టింది.

నూతన కమిటీ ఏర్పాటుపై అందరిచూపు

ఏఎంసీకి కమిటీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతుండగా ప్రస్తుతం కూటమి సర్కారు ఆధ్వర్యంలో ఏడాది కాలపరిమితితో కమిటీ ఎంపికపై చర్చలు మొదలయ్యాయి. అధ్యక్ష పదవి కోసం పలువురు ఆశావహులు ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించారు.

గుడివాడ మార్కెట్ యార్డుకు ఏటా రూ.5 కోట్ల ఆదాయం వస్తుంది. దీని పరిధిలో నాగవరప్పాడు, చినలింగాల, రామనపూడి, జొన్నపాడు, రుద్రపాకలలో చెక పోస్టులున్నాయి. గత అయిదేళ్లలో ఒక్క రోడ్డు కూడా అభివృద్ధి వేసిన దాఖలాలు లేవు. కనీసం రైతు సంక్షేమం కోసం ఒక్క కార్యక్రమం కూడా చేయలేదు. గత అయిదేళ్లలో పని చేసిన ఛైర్‌పర్సన్ల పదవులు అలంకార ప్రాయంగా మారాయి. మార్కెట్ యార్డుకు వచ్చిన ఆదాయం మొత్తం ప్రభుత్వం తీసుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని రైతులు ఆరోపిస్తున్నారు.

అన్నదాతలకు వెన్ను దన్నుగా నిలిచే వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)లు గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిరాదరణకు గురయ్యాయి. మార్కెట్ కమిటీల నియామకాలు లేకపోవడంతో వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో రైతులు పలు విధాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మార్కెట్ యార్డులకు పూర్వ వైభవం తీసుకురావాలని అన్నదాతలు కోరుతున్నారు.

కొండలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: వేమవరం కొండలమ్మను ఆదివారం 15 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. దేవీనవరాత్రులు రానున్న నేపథ్యంలో ఇక మొక్కుబడులకు అవకాశాలు ఉండవని జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక పాలపొంగళ్లు వండి నైవేద్యంగా సమర్పించారు. మొక్కుబడులు తీర్చుకొని బంధుమిత్రులకు అన్నసమారాధనలు చేసుకున్నారు.

ముగిసిన రోటరీ యువజనోత్సవాలు

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: రోటరీ యువజనోత్సవాల ముగింపు వేడుకలు స్థానిక జీవీ పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి 500 మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. వారిలో 270 మంది బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. కార్యక్రమాల డైరెక్టర్ వై.రెడ్డియ్య చౌదరి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు టీఎన్.రాజశేఖర్, కార్యదర్శి జి.కిరణ్ బాబు, పూర్వాధ్యక్షుడు పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మిద్దె శ్రీనివాస్‌ను సత్కరించారు.

విజేతలతో రోటరీ ప్రతినిధులు

నియోజకవర్గ స్థాయి వాలీబాల్ జట్ల ఎంపిక

ఎంపికైన బాలికలతో వ్యాయామోపాధ్యాయులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు అవనిగడ్డ నియోజకవర్గం నుంచి వాలీబాల్ అండర్-14, 17 బాలికల, బాలుర విభాగం తరపున ప్రాతినిధ్యం వహించేందుకు పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. వివిధ పాఠశాలలకు చెందిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చల్లపల్లి రాజా కళాశాల వ్యాయామోపాధ్యాయులు జి.శ్రీనివాస్ ఎంపిక చేశారు. మండల ఇన్‌ఛార్జి వై.శ్రీలక్ష్మి, వక్కలగడ్డ పీఈటీ నవీన్, వ్యాయామోపాధ్యాయులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

దివిసీమ పునర్నిర్మాణంలో కృష్ణారావు కృషి చిరస్మరణీయం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఉప్పెన అనంతరం దివిసీమ పునర్నిర్మాణంలో మాజీ మంత్రి దివంగత మండలి వెంకట కృష్ణారావు కృషి ఎనలేనిదని ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అంబటి శంకరనారాయణ అన్నారు. వెంకట కృష్ణారావు వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక గాంధీక్షేత్రంలో ప్రకృతి వైపరీత్యాలు, పర్యావరణ పరిరక్షణ, రచయితల పాత్ర అనే అంశంపై కృష్ణా జిల్లా రచయితల సంఘం ఆదివారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వంగల నారాయణరావు, ప్రముఖ రచయిత ఎంఎస్.కేశవరావు (నగ్నముని) తదితరులు ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన పలువురు కవులు, రచయితలు, పర్యావరణ సదస్సులో ప్రముఖ రచయితలు అక్కినేని భవానీప్రసాద్, ఎస్వీ భారతి, డాక్టర్ జీవీ పూర్ణచంద్ మాట్లాడారు. కావ్యాల్లో దివిసీమ ఉప్పెన అంశంపై డాక్టర్ గుడిసేవ విష్ణుప్రసాద్, కొల్లేరు ముంపు, కవుల ప్రతిస్పందన అంశంపై చింతపల్లి వెంకట నారాయణ, జలవిజ్ఞానం, రచయితల పాత్ర అనే అంశంపై అంగత వరప్రసాదరావు, జలవనరుల వినియోగం, రచితల ప్రతిస్పందన అంశంపై సరికొండ నరసింహరాజు ప్రసంగించారు. ఆదుర్తి సుహాసిని, మాదిరాజు శివలక్ష్మి పర్యవేక్షించారు. సాహిత్య సదస్సులో ప్రాచీన సాహిత్యంలో ప్రకృతి పరరక్షణ అంశంపై ప్రముఖ కవి విహారి ప్రసంగించారు. గబ్బిట దుర్గాప్రసాద్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అతిథులు రచయితలను సత్కరించారు. తొలుత తెలుగు తల్లి, మండలి వెంకటకృష్ణారావు విగ్రహాలకు నివాళులర్పించారు.

కూచిపూడి నాట్య కళాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

ఆలయ శుద్ధికి గోమాతలకు పూజలు

గుడివాడ గ్రామీణం,న్యూస్‌టుడే: తితిదే లడ్డూ ప్రసాదం కల్తీ పరిహారార్థం ఆలయాలను శుద్ధి చేసేందుకు భాజపా నాయకులు జగన్నాథపురంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం గోమాతలకు ప్రత్యేక పూజలు చేశారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్టా ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

గత 35 సంవత్సరములుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎనలేని సేవలందించి అందరి మన్ననలు పొంది నేడు (ది.30-09-2024) న ఉద్యోగ విరమణ చేయుచున్న శ్రీ సింహాద్రి సత్యనారాయణ గారికి మా హార్దిక శుభాకాంక్షలు. తెలుపుతూ.. వారి భావిజీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటూ...

శ్రీ సింహాద్రి సత్యనారాయణ - శ్రీమతి విజయలక్ష్మి గార్లు
S.A. (B.S.)
Z.P.H.S. లింగారెడ్డిపాలెం, కోడూరు మండలం

లింగారెడ్డిపాలెం Z.P.H.S ఉపాధ్యాయ బృందం

కోడూరు నాగరత్నకుమారి Gr-II, Head Master	కుంభా శివరామప్రసాద్ SA (Mathematics)
మేడా బాజ్జి SA (Social Studies)	బండ పాండులింగ ప్రసాద్ SA (PE)
తుంగల చంద్రశేఖర్ SA (Hindi)	తోలా శ్రీరామ్‌ప్రసాద్ SA (Telugu)
రెడ్డాతు సందీప్ SA (Telugu)	రెడ్డాతు శివ-శ్రీహరిరావు SA (English)
వేముల వీరరాఘవయ్య SA (English)	బాల్లా నాగసుష్మ S.G.T.

కృష్ణమ్మ విరుచుకు పడినా.. ప్రభుత్వం ఆదుకుంది

అవనిగడ్డ మండలంలో 1469 గృహ యజమానులకు రూ.1.46 కోట్లు పరిహారం అందజేత

అవనిగడ్డగ్రామీణం, న్యూస్‌టుడే:

ఇటీవల కురిసిన వర్షాలకు నదీ పరివాహక ప్రాంతాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆపన్నహస్తం అందించి ఆదుకుంది. ఒక్కరికీ కూడా ప్రాణహాని కలగకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించి సకల సౌకర్యాలను కల్పించింది. వరద తగ్గగానే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ముంపు బాధితులను గుర్తించి చర్యలను వేగవంతం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం 20 రోజుల్లోనే నష్టపరిహారం బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. ఒక్కొక్క గృహానికి రూ.10వేలు చొప్పున పరిహారం ప్రకటించింది

☛ అవనిగడ్డ మండలంలో 1469 గృహాలు వరద ముంపు బారిన పడగా ప్రభుత్వం ఒక్కొ గృహానికి రూ.10వేలు చొప్పున రూ.1.46 కోట్లు అందజేసింది. మండలంలోని దక్షిణచిరువోలులంకలో 460, పులిగడ్డ, పాత ఎడ్లంకల్లో 896, వసుమట్లలో 76, అవనిగడ్డలో 37 గృహాలు వరద నీటిలో మునిగిపోయాయి. నెలలోపే కూటమి ప్రభుత్వం తమ బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసిందని బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు చెబుతున్నారు.

పులిగడ్డలోని అక్వీడెక్టు దిగువన గృహాలను ముంచెత్తిన వరద (పాత చిత్రం)

నెలలోపే డబ్బులిచ్చారు..

మాది పులిగడ్డ పంచాయతీలోని రేగుల్లంక. వరదనీరు గ్రామాన్ని ముంచెత్తడంతో మా ఇల్లు మునిగిపోయింది. అధికారులు వచ్చి నష్టపరిహారం కింద రాసుకుని వెళ్లారు. డబ్బులు ఇప్పట్లో రావని అనుకున్నాం. కానీ నెలలోపే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడ్డాయని సమాచారం వచ్చింది. చాలా సంతోషంగా ఉంది. - **ఎం.ఆదిలక్ష్మి, రేగుల్లంక, పులిగడ్డ పంచాయతీ**

కొండంత అండ

వరదలకు మా ఇల్లు మునిగి పోయింది. దిక్కుతోచని స్థితిలో ఒంటరిగా ఉంటున్నాను. ప్రభుత్వం కొండంత అండగా నిలిచి డబ్బులు జమచేసింది. ఇంత మంచి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చుడలేదు. - **కొక్కిలిగడ్డ ఆదిలక్ష్మి, పాతఎడ్లంక**

ప్రవక్త బాటలోనే ఇహపరలోకాల సాఫల్యం

పామర్రు, న్యూస్‌టుడే: ప్రవక్త బాటలోనే ఇహపరలోక సాఫల్యం ఉందని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ అన్నారు. ఆదివారం ప్రవక్త జన్మదిన మాసం సందర్భంగా స్థానిక గఫార్ సెంటరులో అబ్దుల్లా ఉమ్రి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా మాట్లాడుతూ ప్రవక్త మహ్మద్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈ సందర్భంగా పామర్రులోని వివిధ విద్యాసంస్థల నుంచి వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి శరీష ప్రియ, ద్వితీయ అబ్దుల్ సాహెబ్, తృతీయ భాగ్యశ్రీకి లభించాయని నిర్వాహకులు తెలిపారు. ఆత్మీయ అతిథులుగా డాక్టర్ సింగం శివయ్య, పులి కేశవబాబు, శ్యామ్యూల్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఇస్లామి హింద్ సభ్యులు, ఎమ్మెల్యే కుమార్‌రాజా

వృద్ధురాలి నేత్రదానం

బేబిసరోజిని (పాత చిత్రం)

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: నందివాడ మండలం తుమ్మలపల్లికి చెందిన గూడపాటి బేబిసరోజిని(93) వయోభారంతో స్వగృహంలో మృతి చెందడంతో మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మృతురాలి కుమార్తెల సమ్మతితో తాడిగడపలోని ఎల్వీప్రసాద్ నేత్ర వైద్యశాల సిబ్బంది వచ్చి ఆమె నుంచి రెండు కార్నియాలు సేకరించారు.

మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలు

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, అందరికీ మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలతో

మా వద్ద అన్ని రకముల టీ, కాఫీస్, జ్యూసెస్, మిల్క్‌షేకులు, బాదం మిల్క్, ఐస్‌క్రీమ్స్, కూలర్స్, కూల్‌డ్రింక్స్ లభించును. ఆర్డర్లపై సప్లై చేయబడును

Chai Masthi

ప్రొ॥ వీరంకి నాగమల్లేశ్వరరావు
కూచిపూడి, కూరగాయల మార్కెట్ ఎదురుగా, మొవ్వ మండలం | 99661 46474.

పదవీ విరమణ శుభాకాంక్షలు

గత 42 సం॥లుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది నేడు గ్రేడ్ -2 హెడ్‌మాస్టర్‌గా పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా వారికి మా హార్దిక శుభాకాంక్షలు. వారి భావిజీవితం ఆయురారోగ్యాల సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తూ..

శ్రీ రావెళ్ళ వరుణ్‌కుమార్
గ్రేడ్-2 HM, ZPHS, యలమర్రు
శ్రీమతి మేడిమేరి ఫ్లారెన్స్ గారు

కుమార్తెలు
డా॥ రావెళ్ళ మోనిక
MBBS, MS, DLO, CAS.S, ENT

అల్లుళ్ళు
డా॥ కాడాలి అరుణ్‌కుమార్
MBBS, MS (Orthopedics) Consultant Arthroscopy & Joint Replacement Surgeon of Medicover Hospitals - Kakinada

రావెళ్ళ మనోజ్ఞ
Senior Manager - Canara Bank.

కాటూరి ప్రభాశిత్
Superintendent of Customs, Central Tax & Central Excise, Ministry of Finance, Govt. of India

మనుమడు - మనుమరాండ్రు
కాడాలి విహాన్, కాటూరి ఇవాన్షిక్, కాడాలి నియన ధృతి

ప్రసాద్‌కు గుర్రం జాషువా స్మారక సాహిత్య పురస్కారం

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రుకు చెందిన రచయిత, సాహితీవేత్త పి.ఎం.ఎస్.ప్రసాద్‌కు కవికోకిల గుర్రం జాషువా జయంతి పురస్కరించుకొని గుర్రం జాషువా స్మారక సాహిత్య సేవా అవార్డు ప్రదానం చేశారు. ఆదివారం విజయవాడ రాగూర్ గ్రంథాలయంలో అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ నిర్వహించిన జాషువా జయంతిలో 'కాకుల యుగంలో కవికోకిల రాగాలు' అనే వ్యాసం రాసిన ప్రసాద్‌కు అంతర్జాతీయ సేవా సంస్థ ఛైర్మన్ యోహాన్ చేతులమీదుగా అవార్డు అందజేశారు. ప్రసాద్‌ను పామర్రు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎం.వెంకయ్య, మానవతా సంస్థ అధ్యక్షుడు పామర్తి వెంకటనారాయణ, కళాపరిషత్ అధ్యక్షుడు ఎన్.త్రివిక్రమరావు, మానవతా జిల్లా కార్యదర్శి సీతాల ప్రసాద్, మహిళా మండలి నిర్వాహకులు విశాలాక్షి తదితరులు అభినందించారు.

అవార్డు అందుకుంటున్న ప్రసాద్

దక్షిణ చిరువోల్లంకను వీడని ముంపు

- అవస్థలు పడుతున్న గ్రామస్థులు
- పట్టించుకోని అధికార యంత్రాగం

ఎస్సీ కాలనీలో..

వడుగువారిపాలెం వెళ్లే రహదారి వెంట..

న్యూస్‌టుడే, దక్షిణచిరువోలులంక(అవనిగడ్డ గ్రామీణం)

దక్షిణచిరువోల్లంకలో వరద ముంపు ఇంకా వీడలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి, కృష్ణమ్మ వరదకు గ్రామం నీట మునిగింది. వరద తగ్గి పక్షం రోజులకు పైగా గడుస్తున్నా గ్రామంలోని కొన్ని ఆవాసాలు ఇంకా జలదిగ్బంధంలోనే కొట్టుమిట్టాడుతున్నాయి. లంక గ్రామం కావడంతో విషసర్పాల సంచారం ఎక్కువ ఉంటోందని ప్రజలు వాపోతున్నారు. దుర్వసనతో పాటు దోమలు పెరిగి ఇబ్బందిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దివిసీమలో ఇప్పటికే డెంగీ వ్యాప్తి అధికంగా ఉండడంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి మురుగు నీటిని బయటకు పంపేందుకు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

ఫ్లెక్సీల తొలగింపు

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి జె.పవన్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక ప్రధాన రోడ్డు పక్కన వివిధ రాజకీయ, ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పంచాయతీ సిబ్బంది తొలగించారు.

రహదారి నిర్మించండయ్యా

పామర్రు మండలం జమీగొల్వేపల్లి నుంచి యలమర్రు వెళ్లే జిల్లా పరిషత్తు రహదారి గోతులు పడి ప్రయాణికులకు అపాకర్యంగా మారింది. 2.5 కిలోమీటర్ల పొడవు గల ఈ మార్గం ఏడెనిమిదేళ్ల కిందట నిర్మించగా ప్రస్తుతం పాడైంది. జమీగొల్వేపల్లి, పెదపారుపూడి మండలం ఎలమర్రు ఆయకట్టు రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే కుమార్‌రాజాను ప్రజలు, రైతులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పామర్రు గ్రామీణం

పర్యాటకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న మెరైన్ పోలీసులు

సాగరం వద్ద యాత్రికుల సందడి

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: పాలకాయతిప్ప సాగరం వద్ద ఆదివారం పలువురు యాత్రికులు సందడి చేశారు. అలలు పెద్ద ఎత్తున వస్తుంటాయని, లోతుకు వెళ్లొద్దని మెరైన్ పోలీసులు వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. స్నానాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెరైన్ సీఐ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ముందు జాగ్రత్తల గురించి యాత్రికులకు వివరించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

గత 35 సంవత్సరములుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎనలేని సేవలందించి అందరి మన్ననలు పొందిన శ్రీ సింహాద్రి సత్యనారాయణ గారు నేడు ది. 30-09-2024న ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా వారికి మా హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ...

శ్రీ సింహాద్రి సత్యనారాయణ - శ్రీమతి విజయలక్ష్మి గార్లు
S.A. (B.S.)
Z.P.H.S., లింగారెడ్డిపాలెం, కోడూరు మండలం

అన్నయ్యలు - వదినలు
సింహాద్రి లంకేశ్వరరావు - అమ్మాజి
Rtd. సూపరింటెండెంట్
సింహాద్రి బాబురావు - లంకేశ్వరమ్మ

తమ్ముళ్లు - మరదళ్లు
సింహాద్రి మాణిక్యాలరావు - శారద
సింహాద్రి శ్రీనివాసరావు (SGT) - నీలిమ

మరియు ఇతర కుటుంబ సభ్యులు

కుమారుడు: సింహాద్రి మనోహర్ B.Tech.
కోడలు: పర్చూరి లక్ష్మీవిశ్వర్య (SBI)
మనుమరాలు: సింహాద్రి జాన్వికధన్వి
కుమార్తె: సింహాద్రి శిరీష (SGT)
అల్లుడు: తోట నవీన్‌కుమార్ SA (PE)
మనుమడు: తోట నిఖిల్‌కృష్ణతేజ
మనుమరాలు: తోట యశశ్రీ

బావమరుదులు
పర్చూరి ఉదయభాస్కర్ (Retd P.G.T. - APRS)
పర్చూరి అశ్వనికుమార్ (S.G.T.)

(c) eenadu

RC.1574/2024-H5

O/o The Electoral Registration Officer, Krishna - Guntur Graduates' Constituency & District Revenue Officer, Guntur.

ANNEXURE-A

PREPARATION OF ELECTORAL ROLLSFOR KRISHNA-GUNTUR GRADUATES' CONSTITUENCY OF ANDHRA PRDESH LEGISLATIVE COUNCIL

Notice under rule 31(3) of the Registration of Electors Rule,1960

(1) In pursuance of rule 31(3) of the Registration of Electors Rules, 1960 each of the Electoral Registration officers whose particulars appear in the FIRST SCHEDULE below calls upon every person entitled to be registered in the electoral roll of the constituency mentioned therein to send to, or deliver at, his office on or before the 6th November 2024 (Wednesday) at the latest an application in Form-18 appended to the Registration of Electors Rules, 1960 and reproduced in the second schedule below, for inclusion of his /her name.

(2) The application may also be sent to the Assistant Electoral Registration Officers/Designated Officers whose particulars are shown in the FIRST SCHEDULE below.

As the electoral rolls for the Graduates' Constituencies are required to be prepared afresh every time before an election, all persons whose names are included in the existing electoral rolls for these constituencies should also submit fresh applications in the prescribed form.

Qualifications:- Every person who is a citizen of India, is ordinarily resident in the constituency and for at least 3 years before 1st November 2024 (i.e. qualifying date) been either a Graduate of a University in the territory of India or in possession of an equivalent qualification is eligible to be included in the electoral roll. The list of the said equivalent qualifications is available with the officers mentioned in the First Schedule below as well as on the above website link "e-Registration-Council Constituency-Form-18". The period of three years shall be computed from the date on which the result of the qualifying degree examination was declared and published by the University or other authority concerned.

(3) The application in Form-18 (annexed at SECOND Schedule) must be duly supported by any one of the following forms of documentary evidence in all cases:-

(a) The degree, diploma (Inter+diploma 3 years course) or certificate in original granted by the University or Institution concerned or any copy thereof duly self attested and duly authenticated by any of the Additional Designated officers, who is of the rank of:- (a) Tahsildar; (b) Principals of the Govt. Degree Colleges/Inter Colleges; (c) Principals of the Govt. Girls Degree Colleges /Girls Inter Colleges; (d) Joint Block Development Officers of all Blocks (EO, PR&RD); (e) Executive Officers (Gazetted) (Panchayat Secretary-Gr.I) of Nagar Palikas /Panchayats; (f) All the Gazetted Officers of the District concerned (f) Notary Public (subject to verification); or

(b) A copy of an entry in the Government record or a certificate issued to a Graduate employee by the Gazetted Head of offices, in the prescribed format which is reproduced as THIRD SCHEDULE below, on the basis of entries in Government records in his custody or a copy entry in the record of the Statutory Body, corporation or public undertaking specifying the degree, diploma or certificate possessed by the claimant duly attested by the Head of the office concerned ;or

(c) An attested copy of the card of registration as registered Graduate issued by the University, a certified copy of the relevant entry in the list of registered Graduates' the Roll of Advocate, the register of Medical practitioners ,the register of Charted Accountants ,the register of Engineers maintained by Institute of Engineers etc ;or

(d) An affidavit by the claimant supported by a certificate from the Register of the University , or the Principal of a College affiliated to any University or from the Head of the Department of such College under whom he had studied.

(e) The mark sheet in original granted by the University or Institution concerned or any copy thereof duty self attested and duty authenticated by the Additional Designated Officer provided that there is clear indication there that claimant has passed the concerned examination.

(4) The eligible persons should apply for enrolment of their names in the prescribed From 18 along with supported documents listed in Para 3 above, as por the procedure given below:-

(a) In case where the applications are sent by post to the ERO/AERO /Designated Officer, the applicant has to enclose with his application, a copy of his degree/certificate/mark sheet duly self attested and duly authenticated by the Additional Designated Officer.

(b) In cases where the applicant directly submits his application in person before the Designation Officer duly appointed for the purpose, he will produce the original degree/certificate/mark sheet before the designated officer.

(5) Any application where the above procedure is not followed will be summarily rejected by the ERO as incomplete.

(6) Application in bulk (should not be more than 10 forms) whether submitted in person or by post, shall not be considered for inclusion by the ERO. However, the Head of the Institutions may forward the applications of all staff together. One member of a family may also submit the Form 18 of other members of the same family and may get the certificate verified by producing original certificates in respect of each member or submitting copies of supporting documents duly self attested by the applicant and duly authenticated by the Additional Designated Officer.

(7) It should be noted that any person who makes a statement or declaration in the application which is false and which he either knows or believes to be false, or does not believe to be true will be punishable under Section 31 of the Representation of People Act, 1950.

(8) Printed applications in Form-18 may be obtained from the Officers of ERO/AERO/Designated Officers. Manuscript, typewritten, Cyclostyled or privately printed forms or downloaded from the website will also be accepted.

FIRST SCHEDULE

Name of Constituency: KRISHNA- GUNTUR GRADUATES' CONSTITUENCY

Extent: Guntur, Palnadu, Bapatla (Part), Krishna, NTR & Eluru (Part) Districts

Sl. No	Particulars of the Election officers	Designation, Office Address	Contact Telephone Number	Extent of Jurisdiction
1	ERO	District Revenue Officer, Guntur, Collectorate, Guntur	9849904004	Krishna - Guntur Districts (Erstwhile)
2	AERO	Revenue Divisional Officer, Tiruvuru O/o Revenue Divisional Office, Tiruvuru	9989345777	Entire 69-Tiruvuru AC
